# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 13, 2015

**FRIDAY, 13TH MARCH, 2015**

14వ శాసన సభ 4 వ సమావేశం, వాల్యూం- 6 నంబరు-6

**14TH L.A. IV SESSION, VOL-6 NO.-6**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ -23

**23- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ  డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ  శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : ఐదవ రోజు )**

**శుక్రవారం, మార్చి 13, 2015**
**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి) | .... | 5–8 |
| 3. | నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు–సమాధానాలు | ..... | 8– 36 |
| 4. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 36 |
| 5. | జీరో అవర్ | ..... | 36–43 |
| 6. | వ్యవసాయ బడ్జెట్ ప్రకటన | ..... | 44-67 |
| 7. | సభ వాయిదా (మ.గం.1.12 ని.) | ...... | 67 |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
# శుక్రవారం,13వ తేది, మార్చి 2015.

* * *

(సభ ఉదయం 09.00గం.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

## వాయిదాతీర్మానం

**మిస్టర్ స్పీకర్ : అంగన్‌వాడీ ఉద్యోగుల గురించి శ్రీమతి ఆర్.కె.రోజా మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

**Question hour question No.854.**

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు తమతమ స్థానాలనుండి లేచి "అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు జీతాలు పెంచాలి", "అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు వేతనాలు పెంచాలి", "ఎక్కువ పనిగంటలు తక్కువ జీతాలు" అని రాసిఉన్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్ : వాయిదా తీర్మానాన్ని తిరస్కరించామని చెప్పాం. మీరు ప్రాపర్ ఫాంలో రండి. లేకపోతే బడ్జెట్‌పైన మాట్లాడొచ్చు దాంట్లో మాట్లాడండి. లేదా డిమాండ్స్‌పై మాట్లాడొచ్చు అందులో మాట్లాడండి. Okay Now Question hour. Question No. 854. Be seated please, దయచేసి కూర్చోండి. నోటీసు ఇవ్వండి లేదా బడ్జెట్‌పై చర్చలో మాట్లాడండి.

(శ్రీమతి ఆర్.కె.రోజా (మైకు లేకుండా) మాట్లాడే అవకాశం ఇవ్వండి అధ్యక్షా.)

మిస్టర్ స్పీకర్ : లేదమ్మా, మీరు మాట్లాడాలంటే నోటీసు ఇవ్వండి. This is very unfair. ఇది పద్ధతి కాదు.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు తమ స్థానాలను వదలి పోడియం వద్దకు వచ్చి చేరారు. "అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు జీతాలు పెంచాలి" "ఎక్కువ పనిగంటలు తక్కువ జీతాలు" "అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకుల జీతాలు పెంచాలి" అని రాసిఉన్న ప్లకార్డులను చేతపట్టుకొని "అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలి" "అంగన్‌వాడీ

కార్యకర్తలకు జీతాలు పెంచాలి" "అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలపై చర్చించాలి" అంటూ నినాదాలు చేయసాగారు. (ప్రక్కరాష్ట్రాల్లో అంగన్‌వాడీ వర్కర్స్‌కు జీతాలు పెంచారు అన్నారు)

మిస్టర్ స్పీకర్ : మీరు నిజంగా సమస్యలపై మాట్లాలంటే, నోటీసు ఇవ్వండి. ప్లీజ్ దయచేసి కూర్చోండి.

(పోడియం ముందున్న వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : మీకు నిజంగా సమస్యలపై చర్చించాలని ఉంటే చర్చించండి. నో.. నో, ప్లీజ్... హౌస్ స్టాల్ చేయడం మంచిదికాదు. దయచేసి కూర్చోండి. ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

మిస్టర్ స్పీకర్ : లీడర్ ఆఫ్ ది అపోజిషన్.. మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. ప్లీజ్.. ప్లీజ్ .. దయచేసి కూర్చోమని చెప్పండి. నో... నో...

(పోడియం ముందున్న వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

The house is adjourned for 10 minutes.

**(The House then adjourned at 09.05 a.m.)**

**(స్వల్ప విరామనంతరం ఉదయం 09.17 నిమిషాలకు సభ తిరిగి సమావేశమైనది గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెంబర్ 854 మినిస్టర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డితోబాటు మరి కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి అంగన్ వాడీ వర్కర్ల సమస్యల పైన మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : శ్రీకాంత్‌రెడ్డి గారూ, మీరు వచ్చినప్పుడే చెప్పాను. This subject is important. You give a notice and come in an appropriate form. లేదా బడ్జెట్‌లో అవకాశం ఉంటుంది, డిమాండ్స్ మీద అవకాశం ఉంటుంది అప్పుడు మాట్లాడండి. I am not denying this subject.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః ఇంపార్టెంట్ ఇష్యూ సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః ఇంపార్టెంటే.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి ః కానీ వాయిదా పడుతున్నాయి సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః వాయిదా పడుతున్నాయంటే అందుకు గల కారణాలను అందరూ విశ్లేషించుకోవాలి. అది నేను చెప్పేది కాదు కదా! నేను ఎప్పుడు కూడా వాయిదా వేయాలని కోరుకోను. పూర్తిగా అజెండా మొత్తం మీద చర్చ జరగాలనే నేను కోరుకుంటున్నాను. వాయిదా వేయడానికి కారణాలు అనేకం ఉంటాయి వాటి గురించి నేను మాట్లాడను, but you come in an appropriate form.

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్న నెంబర్ 854 మినిస్టర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్.

(ఈ సందర్భంలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః దేని మీదండీ?

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) (గుడివాడ)ః అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల మీద సార్. (మైక్ లేకుండా)

MR. SPEAKER: When the notice for Adjournment Motion is disallowed, there is no question of discussion. Yes, Minister garu.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి ః ఎప్పుడు అవకాశం ఇస్తారో చెప్పండి సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః మీరు నోటీసు ఇవ్వకుండా ఎప్పుడు అవకాశం ఇస్తారంటే ఎట్లాగండీ. ముందు మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి ః ఆల్‌రెడి నోటీసు ఇచ్చాం సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్ : అది నాకు అందలేదండీ. ఈ సబ్జెక్ట్‌పైన నోటీసు ఇవ్వండి వచ్చిన వెంటనే అజెండాలో ఇంక్లూడ్ చేద్దాము.

**ప్రశ్న నెం.854 (41)**

**గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలోని గ్రానైట్ మైనింగ్ కంపెనీలు అధిక మొత్తంలో పన్నును ఎగవేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ఈ రోజు మనమంతా చూస్తున్నాం రాష్ట్రం విడిపోయిన తర్వాత, రాష్ట్రానికి ఆదాయం ఏ విధంగా వస్తుందని ప్రతి ఒక్కరు ఆలోచిస్తున్న విషయం. అటువంటి పరిస్థితుల్లో గ్రానైట్ మైనింగ్ కంపెనీలు అధిక మొత్తంలో అక్రమ మార్గాల్లో పన్నులను ఎగవేస్తున్న విషయం వాస్తవమేనా అంటే లేదండీ అని మంత్రి గారు సమాధానమిచ్చారు. లేదా వాటి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగితే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానమిచ్చారు. ఆ సమాధానం సత్యదూరమైనది. మంత్రి గారిని కూడా నేను కోరుతున్నాను. ఎందుకంటే గ్రానైట్ కంపెనీలు, మైనింగ్ లీజులను పొందిన కంపెనీలు ఏవైతే ఉన్నాయో, వారు రెండు మూడు మార్గాలను ఎంచుకోవడం జరిగింది. కొంత మంది కంపెనీల వారు వాళ్లకు ఇచ్చిన మైనింగ్ లీజులను సబ్ లీజుకు ఇవ్వడం, వాళ్ల దగ్గర ఉన్న మైనింగ్ చేసిన దానిని, సబ్ లీజుకు ఇచ్చిన కంపెనీల ద్వారా అమ్మడం, వాటికి ప్రభుత్వానికి రాయల్టీని లేదా దీని ద్వారా 14.5 శాతం సేల్స్ ట్యాక్స్‌ను కూడా ప్రభుత్వానికి కట్టాల్సి ఉంటుంది.

...

గ్రానైట్ కంపెనీలు రాయల్టీలు కట్టకపోవడం వల్ల ప్రభుత్వం ఆదాయం కోల్పోతోంది. గ్రానైట్ రేటు దాదాపు రెండు వేల రూపాయల నుంచి మొదలుకుని గ్రేడ్స్‌ను బట్టి ఆ పైబడి

ధర పలుకుతుంటుంది. గ్రానైట్ కంపెనీలు రాయల్టీ మరియు సేల్స్ ట్యాక్స్ కట్టకపోవడం మూలాన ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోవడం జరుగుతోంది. ఇటువంటి కేసులు మా దగ్గరే చాలా ఉన్నాయి. దాదాపు మా దగ్గరే ఇరవై, ముప్పై కేసులున్నాయి. ఈ సందర్భంగా ఒక అంశాన్ని ఉదాహరణగా సభ ముందుకు తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఆనంద్ గ్రానైట్ కంపెనీ అనేది మా ప్రాంతంలో ఉంది. ఆ కంపెనీ ఒక మైనింగ్ కంపెనీకి సబ్‌లీజ్‌కు ఇవ్వడం జరిగింది. సబ్‌లీజ్‌కు ఇచ్చిన కంపెనీలో అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించి మైనింగ్‌ను త్రవ్వుకుపోవడం జరుగుతొంది. వాళ్లకు సబ్‌లీజ్‌కు ఇవ్వకూడదనే విధంగా ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికి అక్రమంగా సబ్ లీజ్‌కు ఇవ్వడం మూలంగా మైనింగ్ అంతా త్రవ్వుకుపోవడం జరుగుతోంది. త్రవ్విన గ్రానైట్‌ను క్షేత్రస్థాయిలో చూపించకపోవడం వల్ల రాష్ట్రప్రభుత్వానికి నష్టం జరుగుతోందనేది ఒక అంశం.

అధ్యక్షా, బయట మార్కెట్లో ప్రకాశం జిల్లా చీమకుర్తి గ్రానైట్‌కు ఎంత విలువ ఉందనే విషయం మనకందరికి తెలుసు. అమ్మే ధర ఏదైతే ఉందో దానికంటే తక్కువ ధరకు ఇన్వాయిస్ చేసి చూపించడం మూలాన ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్న విషయం వాస్తవమా, కాదా అని గౌరవ మంత్రి గారిని తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే, ఇవాళ మనం వాస్తవంగా చూస్తే చాలా గ్రానైట్ కంపెనీలన్నీ కూడా చేస్తున్న వాల్యూమ్‌ను చూపించడం లేదు. త్రవ్విన మొత్తంలో కేవలం పది నుంచి పదిహేను శాతం మాత్రమే అధికారిక లెక్కలను చూపిస్తున్నారు. మిగతా మొత్తం అంతా అక్రమ మైనింగ్ ద్వారా బయటకు తరలిపోతున్నదనేది వాస్తవం. ఇది జగమెరిగిన సత్యం. కాబట్టి, అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకుగాను ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని తమరిద్వారా కోరుతున్నాను.

ఎందుకంటే, చాలా కేసులు ఇటువంటివి ఉన్నాయి. కొంత మంది అధికారుల అలసత్వం, తప్పిదం వల్ల ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు అక్రమ మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోతోంది. కాబట్టి మంత్రి గారిని నేను అడుగుతున్నదేమిటంటే, అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయవలసిందిగాసభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గుంటూరు జిల్లా ఫిరంగిపురం దగ్గరోని గొల్లపాలెం గ్రామం నందు కూడా గ్రానైట్ కంపెనీలు మైనింగ్ లీజ్‌కు చాలా ఇచ్చాయి. ఆయా కంపెనీలు నిర్దేశించిన ప్రకారం కాకుండా అక్రమ మైనింగ్ చేయడం మూలాన ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతోంది. తద్వారా ప్రభుత్వానికి ఆర్థికపరమైన నష్టం కూడా జరుగుతోంది. ఆ విషయమై కూడా ప్రభుత్వం ఏమి

చర్యలు తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా  తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, అవినీతిని, అక్రమాలను  అరికట్టాలనే ధ్యేయంతో కీర్తిశేషులు మన అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు 1986వ సంవత్సరంలో ప్రభుత్వం తరపున విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనే డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి వరకు దేశంలో మరే ఇతర రాష్ట్రంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్  శాఖ అనేది  ఉండేది కాదు.  దేశంలో మొట్టమొదటిసారిగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత శ్రీ నందమూరి తారకరామారావు గారికే దక్కింది. ఆనాటి నుంచి ప్రతి జిల్లాలో ఒక సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారితో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ నడపబడుతోంది.  అందులో అన్ని డిపార్ట్‌మెంట్ల నుంచి కూడా అధికారులు పనిచేస్తుంటారు.  ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసిస్టెంట్ డైరెక్టర్, మైనింగ్స్ డిపార్ట్‌మెంట్ నుంచి కూడా 19 మంది అసిస్టెంట్ జియాలజిస్ట్‌లు కూడా అందులో పనిచేస్తున్నారు.  విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ కూడా కార్యాలయంలో విధులు నిర్వహిస్తుంటారు.

అధ్యక్షా, గత సంవత్సరం ప్రభుత్వానికి వచ్చిన రాయల్టీ విషయానికొస్తే, 2013-14వ సంవత్సరానికి గాను 7.25 లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు మన రాష్ట్రంలో ప్రొడక్షన్  చేసిన మూలాన ప్రభుత్వానికి రూ.174.00 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే,  debt rentsతో కలిపి ఆ మేరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ప్రస్తుత సంవత్సరమైన 2014-15వ సంవత్సరానికి గాను 8.29 లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు మన రాష్ట్రంలో ప్రొడక్షన్  చేసిన మూలాన ప్రభుత్వానికి రూ. 148.00 కోట్ల ఆదాయం వచ్చింది.  ఆ మొత్తం కూడా జనవరి 15వ తారీఖు వరకు మాత్రమే ప్రభుత్వానికి రెవెన్యూ సమకూరింది. అప్పటి నుంచి  ఇంకా మార్చి మాసం చివరి వరకు రెండు నెలల కాలం ఉంది.  ఆ కాలంలో debt rents మాత్రం రూ. 25.00 కోట్ల మేరకు వచ్చింది. మొత్తం కలిపి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 173.00 కోట్ల ఆదాయం సమకూరింది. మిగతా ఈ రెండు నెలల కాలంలో ప్రభుత్వానికి మరో రూ.20.00 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అన్ని కలిపి  ప్రభుత్వానికి రూ.193.00 కోట్ల ఆదాయం సమకూరుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన ఆనంద్ గ్రానైట్ కంపెనీ  ప్రభుత్వానికి రాయల్టీ చెల్లింపు విషయంలో గానీ, పన్నుల ఎగవేతలో సబ్ లీజ్‌కు కంపెనీలను తీసుకుని ప్రభుత్వానికొచ్చే రాయల్టీ కట్టడం లేదనే విషయంలో గానీ, గుంటూరు జిల్లా ఫిరంగిపురం దగ్గరోని గొల్లపాలెం వద్ద నున్న మైనింగ్, గ్రనైట్ కంపెనీలు కూడా రాయల్టీ చెల్లింపు విషయంలో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాయనే విషయాలను ప్రస్తావించారో ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రభుత్వంలో అక్రమాలు చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ఎవరైనా అక్రమాలకు

పాల్పడినా గానీ, ప్రభుత్వానికి నష్టం కల్గించేలా ప్రయత్నించినా కూడా ప్రభుత్వం ఎవరిని ఉపేక్షించదు. కచ్చితంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అవినీతిరహిత పాలన అందించడానికి, ప్రజల సమస్యల పట్ల పారదర్శకంగా పనిచేయడానికి, గాను గౌరవ ముఖ్యమంత్రి గారు మాకందరికి సూచించడం జరిగింది. అందుకు అనుగుణంగానే ఎక్కడ అక్రమాలకు తావు లేకుండా మేమంతా విధులు నిర్వర్తించడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలపైన తగిన ఆధారాలను ప్రభుత్వానికి అందించినట్లైతే అక్రమార్కులపైన తప్పనిసరిగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 706 (42) Minister for Transport, Road and Buildings.

**ప్రశ్న నంబర్: 706 (42)** **శ్రీ భూమా నాగిరెడ్డి, ఎమ్మెల్యే**

గౌరవనీయులైన రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల క్రింద అనధికారంగా దుకాణాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఆ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్ధా రాఘవరావు):**

అ) అవునండి.

ఆ) మరియు ఇ) అవునండి. పోలీసు అధికారుల సహాయంతో అనధికార ఆక్రమణదారులను ఖాళీ చేయించవలసిందిగా నంద్యాల తహసీల్దార్‌ను కోరడమయింది.

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల): అధ్యక్షా, కర్నూలు జిల్లా నంద్యాల పార్లమెంట్ స్థానానికి గానీ, నంద్యాల మునిసిపాలిటీకి గాని ఒక చరిత్ర ఉంది. ముఖ్యంగా నంద్యాల

పార్లమెంట్ స్థానం విషయానికొస్తే, 1977వ సంవత్సర కాలంలో ఆనాడు దేశంలో కాంగ్రెస్ (ఐ) పార్టీ హవా నడుస్తున్న కాలంలో శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు జనతా పార్టీ తరఫున నంద్యాల పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికల్లో పోటీచేసి ఆ స్థానం నుండి వారు గెలవడం జరిగింది. ఆనాడు పార్లమెంట్ నందు జనతాపార్టీ తరఫున కేవలం ఒక సీటే ఉండేది. అది కూడా నంద్యాల పార్లమెంట్ స్థానం నుంచి ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి గారే. ఆ తదుపరి వారు భారత రాష్ట్రపతి హోదాకు ఎదిగిన విషయం మనకందరికి తెలిసిందే. తరువాత శ్రీ పి.వి. నరసింహారావు గారు 1992వ సంవత్సర కాలంలో అదే నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఆనాడు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి భారత ప్రధాన మంత్రిగా ఉన్న విషయం కూడా అందరికి తెలిసిందే. వారు కూడా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినవారే.

అధ్యక్షా, నంద్యాల పార్లమెంట్ పరిధిలో జరిగిన అభివృద్ధి విషయానికొస్తే, పేరైతే గొప్పగా ఉంది గానీ ఊరంతా దిబ్బగా ఆరోజు నుంచి ఈనాటి వరకు ఉంది. ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా నంద్యాల పట్టణం ఉంది. తద్వారా ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వాస్తవం. నంద్యాల పట్టణం చుట్టు రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి ఐదు రోడ్లతో కూడిన మార్గం ఉంది. అందులో దాదాపు మూడు రోడ్లు 7.3 మీటర్లుగా ఉన్నటువంటి ఆ రోడ్లు నేడు ఆక్రమణకు గురి కావడం వల్ల కేవలం 3.5 మీటర్ల వరకే పరిమితమైనాయి. రోడ్లన్ని ఆక్రమణకు గురై ప్రధాన వీధుల్లో ప్రజానీకం బయటకు రావాలంటే కూడా బయపడుతున్న పరిస్థితి నెలకొని ఉంది. దానికి తోడు మహిళలు మార్కెట్‌కు వెళ్లాలన్నా, విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలన్నా, కాలేజీలకు విద్యార్థులు వెళ్లాలన్నా, ఏ ఒక వ్యక్తి రోడ్డు మీదకు రావాలంటేనే బయపడే పరిస్థితి ప్రస్తుతం నంద్యాల పట్టణంలో నెలకొని ఉంది. రెండు రోడ్ల మీద ఆనాడు ఒక బ్రిడ్జి నిర్మాణం చేపట్టబడింది. తద్వారా బ్రిడ్జి క్రింద ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలన్నీ ఖాళీగా ఉన్న మూలాన కొంత మంది రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆ స్థలాన్ని స్వాధీనపర్చుకుని లీజ్ పేరిట వేరే వాళ్లకు ఇవ్వడం మూలాన ఆ ప్రాంతంలో కట్టెల డిపోలు, హోటల్స్, బ్రిడ్జికి ఇరువైపుల ఉండే పిల్లర్స్ మధ్యన రాడ్లు వేసుకుని వెల్డింగ్ షాపులను ఏర్పాటు చేసుకున్న పరిస్థితి అక్కడ దాపురించింది.

MR. SPEAKER: Bhuma Nagi Reddy garu, put your Question.

శ్రీ భూమా నాగిరెడ్డి: అధ్యక్షా, నాకు వచ్చే సమయమే చాలా తక్కువ. నేనంటేనే మీరు కొంచెం ఇదిగా చూస్తున్నారు.

MR. SPEAKER: No, No........... Nagi Reddy garu, put your supplementary Question........

శ్రీ భూమా నాగిరెడ్డి: అధ్యక్షా, నిన్న సభలో ఒక క్వశ్చన్‌కు సంబంధించి ఎంతో మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. నాకు మైక్ ఇవ్వాలంటేనే మీరు ఇవ్వలేకున్నారు. వచ్చిన అవకాశాన్నే నేను సద్వినియోగపర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. రెండు చిన్న అంశాలనే ప్రస్తావించేందుకు ప్రయత్నం చేస్తున్నాను. నేను ఎక్కువ సమయం తీసుకోను. సప్లిమెంటరీ కూడా నాకు అవసరం లేదు.

రోడ్లు ఇరుకుగా తయారుకావడం వల్ల, కొన్ని రోడ్లు ఆక్రమణలకు గురికావడం వల్ల ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతోంది. నంద్యాలకు సంబంధించిన రోడ్ల విషయంలో ప్రభుత్వం బడ్జెట్‌లో ఏ ఒక్క రూపాయి కేటాయించకపోవడం వల్ల మాకు కల్గే నష్టమేమి లేదు గానీ ఈనాడు ఉన్న ప్రధానమైన సమస్య ఎంక్రోచ్‌మెంట్ సమస్యే. రోడ్లు ఆక్రమణకు గురైనాయనే విషయంలోనే మొన్నీమధ్య కాలంలో జరిగిన నంద్యాల మునిసిపాలిటీ నందు జరిగిన సమావేశంలో ఘర్షణ వాతావరణం జరిగి నాపై తప్పుడు కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. రోడ్ల యొక్క ప్రాధాన్యతను గురించి చెప్పడంలో భాగంగానే ఆయా ఉదాహరణలను గౌరవ మంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి మీ ద్వారా నేను ప్రస్తావించాల్సి వచ్చింది. రోడ్లు మరియు భవనాల శాఖకు పూర్తి సమాచారంతో మేం ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ విషయమై నంద్యాల మునిసిపాలిటీ చైర్మన్‌కు లేఖ వ్రాయగా అంశం మా పరిధిలో లేదనే సమాధానం చెబుతున్నారు. మేం అడుగుతున్నది రోడ్డు వైడనింగ్ కాదు, ఎంక్రోచ్‌మెంట్ విషయమే. రోడ్డు వైడనింగ్‌కైతే ఖచ్చితంగా బడ్జెట్ నందు నిధులు కేటాయించాల్సి ఉంటుంది. ఒక పైసా ఖర్చు చేయకుండా ఆక్రమణలకు గురైన రోడ్లను కాపాడగల్గితే ప్రజానీకానికి ప్రయోజనం చేకూరుతుంది. కానీ, ఆక్రమణలను మునిసిపాలిటీ అధికారులు తొలగిస్తారో, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు తొలగిస్తారో లేదా రెవెన్యూ శాఖాధికారులు తొలగిస్తారో మాకైతే అర్థం కావడం లేదు. ఆ విషయంలో కోర్టు జడ్జిమెంటైతే చాలా క్లియర్‌గా ఇచ్చారు.

...

ఇది ఎందుకు చెబుతున్నానంటే దీని ప్రాధాన్యత గురించి చెప్పదలచి ఆ ఉదాహరణని కోట్ చేయడం జరిగింది. గౌరవ మంత్రివర్యుల డిపార్ట్‌మెంటుకి లేఖ రాశాను. మునిసిపాలిటీ వాళ్లకు లేఖ రాస్తే ఇది మా పరిధిలో లేదు అన్నారు. మేము అడిగేది ఎన్‌క్రోచ్‌మెంటు తొలగింపు, రోడ్డు వైడెనింగ్ కాదు. వైడెనింగ్ చేయాలంటే బడ్జెట్ కావాలి. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజా సమస్యలు తీర్చే విధంగా మీరు ఎన్‌క్రోచ్‌మెంటు తొలగించవచ్చు. మునిసిపాలిటీ వాళ్లు తొలగిస్తారా, ఆర్ అండ్ బీ వాళ్లు తొలగిస్తారా లేక రెవెన్యూ వాళ్లు తొలగిస్తారా మాకు అర్థం కావడం లేదు. కోర్టు జడ్జిమెంటు చాలా క్లియర్‌గా ఇచ్చింది. "The Administration of the State has the power to remove the encroachment at any point of time from any place, if the encroachments are causing obstruction to the easy flow of traffic". అంటే Any Department can take the action.

MR.SPEAKER: Nagi Reddy garu, please conclude.

శ్రీ భూమా నాగిరెడ్డిః అధ్యక్షా, ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ పనే జరుగకుండా దాదాపు 30, 35 సంవత్సరాల నుంచి ఎన్‌క్రోచ్‌మెంటు ఇంత వరకూ తొలగించలేదు. ప్రతీ మునిసిపల్ సమావేశంలో మునిసిపాలిటీ వాళ్లు మేము తొలగిస్తామని అంటున్నారు కానీ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. మీద్వారా గౌరవ మంత్రివర్యులను ఒకటే కోరుతున్నాను. మీరు ఎప్పటి నుంచి ఈ ఎన్‌క్రోచ్‌మెంటును తొలగించే కార్యక్రమం చేపడతారు? ఇది చాలా ముఖ్యమైన విషయం. నా నియోజక వర్గానికి చెందిన సమస్య.

శ్రీ సిద్దా రాఘవరావు (దర్శి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు నంద్యాల –తిమ్మనాయనపేట రోడ్డులో 2/6 నుండి 3/6 వరకు 1 కిలోమీటరు పరిధిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద 57 షాపులు అనధికారికంగా ఉన్నాయని తెలియపరచడం జరిగింది. దానిని పోలీసుల సహాయంతో తొలగించమని ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. రెండు, మూడు రోజుల క్రితం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు ఎక్కడైతే అనధికారికంగా ఎన్‌క్రోచ్‌మెంట్లు గానీ, ఫ్లైఓవర్ బ్రిడ్జిల క్రింద ఎన్‌క్రోచ్‌మెంట్స్ గానీ ఉంటే వాటిని తొలగించమని మా ముఖ్యకార్యదర్శి నుంచి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో నంద్యాల రోడ్లు బాగలేవని సభ్యులు భూమా నాగిరెడ్డి గారు చెప్పడం జరిగింది. రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లు ఎక్కడా బాగాలేవు. దానిమీద దృష్టి లేకపోవడం వల్లనే ఈరోజు రాష్ట్ర ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతున్నారు. మా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని రోడ్లు గ్రామాల నుంచి మండలాలకు, మండలాల నుంచి జిల్లాలు, జిల్లాల నుంచి రాజధానికి రోడ్లను తీసుకు రావాలని ప్లానింగ్‌లో ఉన్నాము. భవిష్యత్తులో నంద్యాలకు సంబంధించిన అన్ని రోడ్లు తీసుకు వస్తాము. ఎన్‌క్రోచ్‌మెంట్ కూడా తొలగిస్తాము. వెంటనే అన్ని రోడ్లను వేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తప్పకుండా నంద్యాలకు సంబంధించి కలెక్టర్ గారి దృష్టికి, ఎస్పీ గారి దృష్టికి తీసుకువెళ్లి ఎన్‌క్రోచ్‌మెంటుని తొలగించడానికి చర్యలు తీసుకుంటాము.

**ప్రశ్న నెం.43 (897) ఐతాబత్తుల ఆనందరావు, ఎం.ఎల్.ఏ.,**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో ప్రత్యేకించి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో రైతులు పెద్ద సంఖ్యలో చేపల పెంపకాన్ని కొనసాగిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, గత ప్రభుత్వం వారి కోసం అమలు చేసిన ప్రోత్సాహక పథకాల వివరాలు తెలపండి;

ఇ) తాజా నీటిలో మత్స్య పరిశ్రమను కొనసాగిస్తున్న రైతులకు సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏమిటి ?

<u>వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):</u>

అ) అవునండీ.

ఆ) వ్యవసాయేతర భూమి మదింపు పన్నును మాఫీ చేయడమయింది. సాంకేతిక మద్దతు, వ్యాధి నియంత్రణ, శిక్షణా సౌకర్యాలను కల్పించడమయింది.

ఇ) మత్స్య పరిశ్రమను ఒకానొక వృద్ధి వాహకంగా ఈ ప్రభుత్వం గుర్తించి, ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నది. మత్స్య పరిశ్రమ రైతుల ప్రయోజనం కోసం 2015-16 సంవత్సర కాలంలో ఈ క్రింది పథకాను అమలు చేయడానికి ప్రతిపాదించడమయింది.

1) తాజా నీటిలో రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించడం.
2) "తిలాపియ రకము" చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం
3) సుస్థిర చిన్న రొయ్యల పెంపకం కోసం యాంత్రీకరణ.
4) జలాశయాలలో కేజ్‌కల్చర్
5) నాణ్యమైన సీడు కోసం తాజా నీటిలో చేపల పెంపక సమూహాల నిల్వ కేంద్రాలను, క్షేత్రాలను అభివృద్ధి చేయడం.

విజయవాడ ప్రాంతాన్ని చేపల పెంపకానికి ప్రపంచ రాజధానిగా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (అమలాపురం): అధ్యక్షా నమస్కారం. 9 జిల్లాల్లో మన రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో మంచినీటి చేపల చెరువుల ఉత్పత్తి జరుగుతున్నది. ఎకరానికి రెండు నుంచి మూడు టన్నుల చొప్పున సమారు 8 నుంచి 12 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతున్నది. దీనిని మన దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం ద్వారా వేలాది కోట్ల రూపాయల ఆదాయం మన రాష్ట్రానికి వస్తున్నది.

ప్రధాన సమస్య ఏమిటంటే 2013, మార్చి నెలలో చేపల చెరువుల రెగ్యులరైజేషన్‌కి జీఓ నెం.7 ఇచ్చారు. సాధారణంగా చేపల చెరువులు తవ్వినప్పుడు కొత్తవైతే రూ.200/- ఎకరానికి ప్రాసెసింగ్ ఫీజు కట్టి చేపల చెరువులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి 2013వ సంవత్సరం మార్చి, 15 నుంచి జూన్, 15వ తేదీ వరకు కేవలం మూడు నెలలు మాత్రమే సమయమిచ్చారు. ఆ మూడు నెలల్లో ఎకరానికి రూ.500/- పెనాల్టీ విధించారు. ఆ మూడు నెలలు రాష్ట్ర విభజన ఉద్యమాల వలన ఆఫీసులు జరగకపోవడం వలన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోలేక పోయారు. కానీ జూన్ 15వ తేదీ తరువాత నుంచి రెగ్యులరైజేషన్‌కి ఎకరానికి రూ.5000/-గా పెనాల్టీని నిర్ణయించారు. దీని వలన సుమారు

1000 మంది రైతులు రెగ్యులరైజేషన్ చేసుకోలేదు. గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే ఈ రూ.5000/- పెనాల్టీని తీసివేసి మిగిలిన రైతులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పిస్తే వాళ్లు కూడా వాస్తవ లిస్టులోకి వస్తారు. దానితో రాష్ట్ర జీడీపికి కూడా మేలు జరుగుతుంది.

గతంలో ఇతర రాష్ట్రాలు పెద్దగా చేపల ఉత్పత్తి చేసేవి కాదు. మన రాష్ట్రం నుంచే ఎగుమతి జరిగేది. కానీ ఇప్పుడు బెంగాల్ గానీ, బీహార్, ఒరిస్సా, పంజాబ్, అస్సాం రాష్ట్రాలు కూడా చేపల ఉత్పత్తి చేస్తున్నాయి. మన రాష్ట్రం నుంచి chilled fishని ఎగుమతి చేస్తాం. కానీ మిగతా రాష్ట్రాలు కూడా ఉత్పత్తి చేయడం వలన వాళ్లు Live Fish ని మన రాష్ట్రానికంటే తక్కువ రేటుకి ఇస్తున్నారు. మన రైతులకి ట్రాన్స్‌పోర్టు ఫీజు, ప్యాకింగ్ ఫీజు అధికంగా ఉండటం వలన ఒక్కో చేపకు రూ.20/- నుంచి రూ.30/- రేటు పెరగడం వలన మన మార్కెట్ పడిపోతోంది. చైనాలో 1000 కిలోమీటర్ల నుంచి 1200 కిలోమీటర్ల వరకు Live Fish ని ట్రాన్స్‌పోర్టు చేసే టెక్నాలజీ ఉంది. అటువంటి టెక్నాలజీని మన రాష్ట్రానికి తీసుకు వస్తే, వేలాది కోట్ల రూపాయల ఆదాయం వచ్చే సెక్టార్ కాబట్టి మన రైతులకి మేలు జరుగుతుంది.

ఫీడ్ విషయంలో రైతులకి ట్యాక్స్ ఇబ్బందికరంగా ఉంది. ఫార్ములేటెడ్ ఫీడ్, మాస్ ఫీడ్ అని రెండు రకాలుంటాయి. ఫార్ములేటెడ్ ఫీడ్‌లో ట్యాక్సు లేదు గానీ మాస్ ఫీడ్‌లో నూనె తీసినా, తౌడు గానీ, సోయ, వేరుశెనగ చెక్క గానీ వగైరాలుంటాయి. వాటి విషయంలో రైతు నేరుగా కంపెనీ నుంచి కొనుక్కుంటే 4 శాతం వ్యాట్ ఉంటుంది. అదే డీలర్ నుంచి కొనుక్కుంటే 8 శాతం వ్యాట్ ఉంటుంది. దీని వలన రైతుకి చాలా భారమవుతోంది. ఎందుకంటే ఒక ప్రక్క ఇతర రాష్ట్రాలు ఉత్పత్తి ప్రారంభించడం వలన ఇతర రాష్ట్రాల నుంచి మన మార్కెట్‌ని కాపాడుకోవాలంటే తప్పనిసరిగా మన రైతుకి మేలు చేయాలి. ఒరిస్సాలో గానీ, కేరళలో గానీ చేపల ఉత్పత్తి రంగాన్ని, ఆక్వా కల్చర్‌ని ప్రభుత్వ వ్యవసాయ సెక్టార్‌గా భావిస్తోంది. మన రైతుల్లో 80 శాతం మంది రైతులు 5 ఎకరాల్లోపు ఉన్నవారే. మెకనైజేషన్ సిస్టమ్ పెట్టి రైతులకి సబ్సిడీ మీద ఆయిల్ ఇంజన్లు గానీ, చేపల చెరువుల్లో ఆక్సిజన్ అందడం కోసం ఏరేట్స్ (Aerates) పెడతారు. కాబట్టి ఆయిల్ ఇంజన్లు, ఏరేట్స్, మిగిలిన అన్ని విషయాల మీద రైతులకి రాయితీ ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ రంగం చాలా కీలకమైంది కాబట్టి తప్పనిసరిగా రైతులకి మేలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, మనకున్న 13 జిల్లాల్లో 10 జిల్లాల్లోని అధిక భాగం రైతాంగం అంతా ఈ ఆక్వామీదే ఆధారపడి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో సాయపడుతున్న విషయం ఇప్పటికే ప్రభుత్వ నోటీసులో వుంది. మా తూర్పుగోదావరి జిల్లాకు వచ్చేసరికి ముఖ్యంగా మా కోనసీమ జిల్లాలో ఉన్న 5 నియోజక వర్గాల్లో 1.50 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఒకప్పుడు మా ప్రాంతం అంతా వ్యవసాయం మరీ ముఖ్యంగా

వరి పంట మీద ఆధారపడిన ప్రాంతం. గత పాలనలో వ్యవసాయోత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధరలు లేక గానీ, ప్రభుత్వాల యొక్క అలసత్వాల వల్ల గానీ చాలా మంది రైతులు వరి వ్యవసాయం నుంచి ఆక్వావైపు రావడం, ప్రతీ భూమిని ఆక్వాగా మార్చడం ప్రభుత్వానికి తెలిసిన విషయమే. ఇవేళ 18,70,000 మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తిని మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాం. దేశంలోని 29 రాష్ట్రాలు ఎంత ఉత్పత్తి చేస్తున్నాయో అందులో సగం ఉత్పత్తి మన రాష్ట్రంలోనే ఉన్నది.

MR.SPEAKER: Please put your question.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: సుమారు రూ.12,000 కోట్ల ఆదాయం మన ఆంధ్రప్రదేశ్‌కి ఆక్వా ద్వారా వస్తున్నది.

...

మా కోనసీమలో ఉన్న ఆక్వా రైతులు దళారీల చేతిలో పడి రేటు లేని సమయంలో చేపలు, రొయ్యలు పట్టడం జరుగుతోంది. ఈ సందర్భంలో రేట్లు ఒక్కసారిగా తగ్గిపోవడం జరుగుతూ ఉంటుంది. కాబట్టి, చేపలు, రొయ్యలను నిల్వ ఉంచేందుకు ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మా రాజోలు నియోజకవర్గంతోపాటు అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, పి.గన్నవరం ప్రాంతాలలో ఎక్కడా కూడా కోల్డ్ స్టోరేజీలు లేవు. అదేవిధంగా సీడ్ కోసం 100 కిలో మీటర్ల దూరం వెళ్లవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా సీకోస్టును ఆనుకొని ఉన్న రాష్ట్రం. న్యూజిలాండ్ దేశం ఏవిధంగా ఉందో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఆవిధంగానే ఉంది. ఆక్వా కల్చర్ రైతులు ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నారనేది మంత్రిగారికి కూడా తెలుసు. ఆ ఇబ్బందులను అధిగమించి, మొదట ఆక్వా కల్చర్ రైతులకు ప్రాముఖ్యతను ఇవ్వడంతోపాటు పరోక్షంగా ఆక్వా కల్చర్ మీద ఆధారపడిన రైతాంగాన్ని కూడా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ దిశగా కోల్డ్ స్టోరేజీలు, ఉత్పత్తుల మీద ఇచ్చే రాయితీలు, వీటి కొనుగోళ్లకు సంబంధించి సబ్సిడీలు ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వ యాజమాన్యంతో విజయవాడలో ఉన్న దానిని అమలాపురం లేదా రాజోలు ప్రాంతంలో పెడితే అక్కడున్న రైతులకు కూడా ఉపయోగపడుతుందన్న విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందా? వీటికి సంబంధించి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా అని మీద్వారా అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ పి. రామాంజనేయులు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి. రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా అనేది ఆక్వాకు పేరు గాంచినది. ఈ ప్రాంతంలో ఉన్న భీమవరంలో రాష్ట్రం మొత్తమీద ఎక్కువ ఆక్వా ఎగుమతి జరుగుతుంది. సుమారుగా రూ.25,000 కోట్లు విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతుంది. కానీ, అక్కడ ఆక్వా కల్చర్ రైతులకు ఏరకమైన సౌకర్యాలూ లేవు. ప్రభుత్వం

నుంచి ఏరకమైన సహకారం లేదు. సీడ్ తెచ్చుకోవాలంటే ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాలి. మేత కొనాలంటే ట్యాక్స్‌ల మీద ట్యాక్స్‌లు కట్టాల్సివస్తుంది. ఇంత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించే మా జిల్లాకి ప్రభుత్వం నుండి ఏరకమైన సహకారమూ లేదు. ఇక్కడ ఆక్వా హబ్‌లను, సీడ్ కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా మా జిల్లాలో ప్రైవేటు కోల్డ్ స్టోరేజెస్ ఉన్నాయి గానీ, ప్రభుత్వం తరపున ఒక్క కోల్డ్ స్టోరేజ్ కూడా లేదు. మార్కెట్ డౌన్‌గా ఉన్న రోజుల్లో రైతులు కోల్డ్ స్టోరేజ్‌ల్లో తమ పంటను స్టోర్ చేసుకొన్నట్లయితే, రేటు వచ్చినప్పుడు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది.

ఇంకో ముఖ్యమైన సమస్య. ఆక్వా కల్చర్‌కు సాగునీరు ఇచ్చే విషయంలో కూడా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చెరువులు తవ్వుకోటానికి కూడా ప్రభుత్వం ఎన్నో నిబంధనలు పెట్టి, ఆక్వాకల్చర్ రైతులను ఇబ్బంది పెడుతోంది. ఒక ఎకరం చెరువును తవ్వడానికి కూడా దాదాపు రూ.25,000లు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి మా నియోజకవర్గంలో ఉంది. దీనిమీద ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ఆక్వా రైతులను ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః గణేష్‌కుమార్.

శ్రీ వి. గణేష్ కుమార్ (విశాఖపట్నం సౌత్) ః అధ్యక్షా, గతంలో కమీషనర్ ఆఫ్ ఫిషరీస్ pond fishing, tank fishing కోసం 5 సంవత్సరాలు లీజు పీరియడ్ ఇచ్చారు. దురదృష్టవశాత్తూ 2013 వ సంవత్సరంలో జారీ చేసిన జీ.ఓ. ప్రకారం లీజు పీరియడ్ రెన్యువల్‌కు ప్రతీ సంవత్సరం 10 శాతం ఫీజును పెంచారు. Inland fishing చేసే మత్స్యకారులకు చాలా కష్టంగా ఉంది. అంతేకాకుండా Cyclones, natural calamities వంటివి inland fishing మీద చాలా ప్రభావం చూపుతున్నాయి. మత్స్యకారులకు వచ్చే లాభాలు కూడా అంతంత మాత్రమే. ఇటువంటి సమయంలో ప్రతీ సంవత్సరం 10 శాతం చొప్పున రెన్యువల్ ఫీజును పెంచుకుంటూ పోతే మత్స్యకారులకు చాలా కష్టం అవుతుంది. దీనిని గౌరవ మంత్రిగారు అర్థం చేసుకుని రెన్యువల్ ఫీజు విషయమై పునఃపరిశీలించవలసిందిగా కోరుతున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆనందరావుగారు నాలుగు విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. 2013వ సంవత్సరంలో మార్చి నెలలో ప్రోసెసింగ్ ఫీజు రూ.500 అని చెప్పారు. ఇప్పుడు రూ.5,000 లు పెనాల్టీని విధిస్తున్నారని చెప్పారు. ఆ విషయాన్ని ఒకసారి స్టడీ చేసి, ఫీడ్ బ్యాక్ తీసుకుని, రైతులకు భారం కాకుండా, రైతులకు అనుకూలంగా నిర్ణయాన్ని తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన విధంగా చైనాలో ఉపయోగిస్తున్న 1000 కిలోమీటర్ల వరకు లైవ్ ఫిష్‌ను ట్రాన్స్‌పోర్ట్ చేసే లాజిస్టిక్స్ టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు మత్స్యశాఖ తరపున ఉత్పత్తిదారులకు ఏవిధమైన సపోర్టు ఇవ్వగలమనే విషయమై స్టడీ చేసి, మన రాష్ట్రంలో కూడా దానిని ప్రమోట్ చేసేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

అదేవిధంగా ఫీడ్‌ను కంపెనీ నుంచి నేరుగా తీసుకుంటే 4 శాతంగా ఉండగా, డీలర్ ద్వారా తీసుకుంటే 8 శాతం అవుతోంది. కాబట్టి, ఎక్కడ తీసుకున్నా 4 శాతం ఉండేవిధంగా, రైతులకు భారం కాకుండా ఉండేందుకు ఈ విషయమై కూడా చర్యలు తీసుకుంటాం.

అదేవిధంగా కొన్ని ఆయిల్ ఇంజిన్స్‌కి రాయితీలు కావాలని అడిగారు. ఆయిల్ ఇంజిన్స్‌ను కూడా ప్రభుత్వం తప్పనిసరిగా చేపల ఉత్పత్తిదారులకు ఇవ్వడం జరుగుతుంది. తప్పకుండా ఆయిల్ ఇంజిన్స్‌కి రాయితీలు ఇస్తామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు, రామాంజనేయులుగారు కోల్డ్ స్టోరేజెస్ ఏర్పాటు గురించి అడిగారు. తప్పకుండా కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి కూడా ఉంది. ఉత్పత్తిదారులు చేపలు, రొయ్యలను నిల్వ చేసుకొనేందుకు కోల్డ్ స్టోరేజీలను తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సీడ్ స్టోరేజీలకు సంబంధించి, సీడ్‌ను దూర ప్రాంతాలనుంచి తీసుకొస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవలే విజయవాడలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పుడు చేపలు, రొయ్యలకు సంబంధించి ఏర్పాటు చేయమని అడిగారు. మొదటి దశలో నెల్లూరు, రెండవ దశలో విశాఖపట్టణంలో Quarantine facility ని ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. తప్పకుండా ఈ సీడ్ సమస్యను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

అదేవిధంగా గౌరవ సభ్యులు గణేష్‌కుమార్ మాట్లాడుతూ రెన్యువల్ ఫీజును ప్రతీ సంవత్సరం 10 శాతం పెంచుతున్నారని చెబుతున్నారు. దానిని కూడా ఒకసారి స్టడీ చేసి రైతులకు భారం కాకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటాం.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి (కావలి) : అధ్యక్షా, మాది నెల్లూరు జిల్లా. మా నెల్లూరు జిల్లాలో కూడా ఆక్వా కల్చర్‌ను ఎక్కువగా చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో నకిలీ సీడ్స్ మీద చర్యలు తీసుకుంటామని అంటున్నారు. కానీ, ఈ ఆక్వా Hatcheries ద్వారా

వచ్చే నకిలీ సీడ్స్ వల్ల చాలామంది రైతులు నష్టపోతున్నారు. యాక్చువల్‌గా ఆ సీడ్ ధర ఐదు పైసలు పడితే, దానిని 50 పైసలు, 60 పైసలకు అమ్ముతున్నారు. చాలామంది Hatcheries పెట్టి ప్రజలను ఈవిధంగా మోసం చేస్తున్నారు. సరియైన విత్తనాలు రాకపోవటంవలన చాలామంది రైతులు నష్టపోతున్నారు. వాటిమీద చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వం తరపునుంచి ఒక రేటును నిర్ణయించి ప్రతీ ఒక్క రైతుకూ ఈ సీడ్స్‌ను సరఫరా చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం. ఈ నకిలీ సీడ్స్ మీద సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట) : అధ్యక్షా, ఈరోజు రాష్ట్రమంతటా కూడా ఆక్వా కల్చర్ ప్రతీ సంవత్సరం గణనీయంగా పెరుగుతూ వస్తుంది. కానీ, ప్రభుత్వం తరపునుంచి ప్రోత్సాహమన్నది పేపర్ల మీద కనిపిస్తుంది తప్పితే, కార్యరూపం దాల్చటం లేదన్నది చాలామంది రైతాంగంలో ఉన్నటువంటి నిరాశ. ముఖ్యంగా ఎటువంటి కార్యక్రమాలు చేస్తామన్నది గౌరవ మంత్రిగారు కూడా చెప్పారు. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ద్వారా వచ్చేవి మన రాష్ట్రానికి రావటం లేదు. కానీ, పాండిచ్చేరి, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల వారు వాటిని ఎక్కువగా తీసుకువెళ్తున్న విషయాన్ని గౌరవ మంత్రిగారు ఒకసారి గమనించాలి. కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చేవి అంటే EMPEDA ద్వారా, అదేవిధంగా Ministry of Commerce ద్వారా ఒక కొత్త pond ను వేసుకోవడానికి 40 వేల రూపాయల సబ్సిడీ, అదేవిధంగా రూ.15,000 లను మూలధనంగా ఇచ్చే కార్యక్రమం జరుగుతూ ఉంది. కానీ మన రాష్ట్రానికి సంవత్సరంలో కనీసం 10 శాతం కూడా రావటం లేదు. మరి దీనిమీద ప్రస్తుతమున్న alliance parties బెల్లం, బెల్లం పాకం వలె కలిసి ఉన్నాయి. కాబట్టి, కేంద్రప్రభుత్వంతో చెప్పి Ministry of Commerce ద్వారా సబ్సిడీలు వచ్చే విధంగా చేయాలని తమరిద్వారా విన్నవిస్తున్నాను.

మరో విషయం ఏమంటే, మా నియోజకవర్గంలో ఇవాళ చాలామంది రైతులకు రుణమాఫీ జరుగకపోవటం వలన ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు మా నాన్నగారికి శిష్యుడు. ఆయన నియోజకవర్గంలో కూడా చాలామంది రైతులు ఆక్వా కల్చర్‌ను చేస్తున్నారు.

...

ఆ రైతులందరూ కూడా ఈ రుణమాఫీలో విపరీతమైన ఇబ్బందులు పడుతూ, కనీసం రొయ్యల సాగుకు వెళితే మనమేమన్నా బయట పడగలుగుతాం అనే ఉద్దేశంతో, ఎక్కువ ఖర్చుతో ఆక్వా సాగు చేస్తున్నారు. వైరస్ వచ్చి పంట నష్టపోతోంది. అలా వైరస్ వచ్చి పంట నష్టపోతున్న ఆక్వాసాగు రైతాంగానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేస్తుందో కూడా చెప్పాలి. మంత్రిగారు మాట్లాడుతూ నాలుగు విషయాలు చెప్పారు. చాలాచోట్ల ఈ రొయ్యల పాండ్స్ ఆక్రమణకు గురై, ఆ పాండ్స్‌లో కనీసం సీడ్ వేసే పరిస్థితులు కూడా లేవు. కేవలం బోర్డులు మాత్రం

మిగిలాయి. వీటిమీద శ్రద్ధ పెట్టి ఎప్పటిలోగా అభివృద్ధి చేస్తారో మంత్రిగారు చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జగ్గిరెడ్డి గారు 'ఎన్.ఎఫ్.డి.బి.' మరియు 'ఎంపెడా' కింద కేంద్రప్రభుత్వం నుంచి మత్స్య పరిశ్రమకు వచ్చే సదుపాయాలను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మనకున్న కేటాయింపుల ప్రకారం చేపల ఉత్పత్తిదారులకు, రొయ్యల ఉత్పత్తిదారులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రభుత్వం కూడా ఫిషరీస్‌లో ఒక కొత్త పాలసీని తెస్తున్నాం. అదేవిధంగా ప్రాసెసింగ్ ప్లాంట్, స్టోరేజి సదుపాయం, కొత్త రకం చేపల ఉత్పత్తిగాని, తెలాపియా కేజ్ కల్చర్ కింద డిసీజ్ కంట్రోల్ మెజర్స్‌ను తీసుకువస్తున్నాం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఫిష్షరీస్‌ను ప్రోత్సహించడానికి అదనంగా నిధులు కేటాయిస్తున్నాం. గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన విషయాలకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టాం. వీటన్నింటినీ డిసీజ్ కంట్రోల్ కింద చర్యలు తీసుకుంటున్నాం.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.673, మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

<u>ప్రశ్న నెం.673 (44)</u>

**శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి, ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) అనంతపురం జిల్లాలో 2013, 2014 సంవత్సరాలలో పంటలు నష్టపోయిన రైతులకు మంజూరు చేసిన పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీల మొత్తం ఎంత;

ఆ) అయితే, మంజూరు చేసిన పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తంలో సదరు రైతుల వ్యక్తిగత ఖాతాలలోకి జమ చేసిన మొత్తం ఎంత?

**గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) ః**

అ) i) 2013వ సంవత్సరంలో అనంతపురము జిల్లాలో నష్టపోయిన రైతులకు రూ.226.36 కోట్ల మొత్తాన్ని పంట బీమా క్రింద విడుదల

చేయడమయింది. 2014వ సంవత్సరానికి బీమా క్లెయింలు ప్రాసెస్‌లో ఉన్నాయి.

ii) 2013 సంవత్సరం కోసం అనంతపురము జిల్లాలో రైతులకు ఏవిధమైన ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేయలేదు. 2014 సంవత్సరానికి, కరవు కారణంగా పంట నష్టాల మదింపును పూర్తి చేయడమయింది. కేంద్ర బృందం సందర్శించిన మీదట మంజూరు ప్రతిపాదనలను ప్రాసెస్ చేయడమవుతుంది.

ఆ) 2013 సంవత్సరానికి మొత్తం రూ.226.36 కోట్లు పంట బీమా క్లెయింలను 4.19లక్షల రైతుల ఖాతాలకు జమచేయడమయింది.

మిస్టర్ స్పీకర్ః విశ్వేశ్వర రెడ్డి.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ) ః అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రి గారు బీమాకు సంబంధించి నిధులు మంజూరు చేశామన్నారు. ఈ డబ్బులు రైతులకు మాత్రం రాలేదు. బీమా ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంకులు అప్పుకింద జమ చేసుకున్నాయి. బీమా మొత్తాన్ని బ్యాంకులు అప్పులకు జమ చేసుకోరాదు, ఆ రైతుల వ్యక్తిగత ఖాతాలలోనే జమచేయాలనే డైరెక్షన్ పార్లమెంటులో గతంలో చర్చ జరిగినప్పుడు వచ్చింది. మన అసెంబ్లీలో కూడా ముఖ్యమంత్రిగారు జమ చేసుకోరాదు అని చెప్పినా కూడా బీమా సొమ్మును బ్యాంకులు అప్పుకింద జమ చేసుకోవడం వల్ల కష్టాల్లో ఉన్న రైతులకి ఏ మాత్రం ప్రయోజనం కలుగలేదు. 2014వ సంవత్సరానికి సంబంధించిన బీమా చేయవలసిన సమయం ఆగష్టు 30వ తేదీకి ముగిసినప్పటకీ, రుణమాఫీ వాయిదా పడుతూ రావడం వల్ల సెప్టెంబరు 15వ తేదీకి మార్చారు. తరువాత అక్టోబరు 30వ తేదీకి మారుస్తామన్నారు. చివరికి బీమా సంస్థలు ఒప్పుకోకపోవడం వల్ల రైతులకి చాలా అన్యాయం జరిగింది. అంతకు మునుపు సంవత్సరం సుమారు 6,00,000ల మంది పంట బీమా కొరకు ప్రీమియమ్ చెల్లిస్తే, ఈసారి కేవలం 1,18,000 మంది మాత్రమే బీమా ప్రీమియంను చెల్లించడం జరిగింది. దానికంటే ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి మంత్రిగారు చెబుతున్న సమాధానం చాలా అన్యాయమైనటువంటిది. ప్రభుత్వం ఏవిధంగా ఇంత సులభంగా మాట మార్చగలదు అనడానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఇది ఒక దుష్ట సాంప్రదాయం. ఎందుకంటే గత ప్రభుత్వం దాదాపు రూ.1340 కోట్లకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీని అంగీకరించి దానిని ఆర్థికశాఖకు పంపించడం జరిగింది. ఈ లోపల ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల ఆ ఇన్‌పుట్ సబ్సిడీ అప్పటికి మంజూరు కాలేదు. అయితే చంద్రబాబునాయుడు గారు మా జిల్లాకి వచ్చినపుడు కూడా ఈ జిల్లా చూస్తే నాకు కడుపు తరుక్కుపోతోంది. ఇక్కడ నుంచే నేను రుణమాఫీ ఎనౌన్స్ చేస్తున్నాను అని చెప్పారు.

బిడ్డలాగా రైతులందరికీ ఉంటానని చెప్పారు. కానీ ఈరోజు మంత్రిగారి సమాధానం చూస్తే 'తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా' ఉంది. ఇది చాలా దారుణమైనటువంటి విషయం. స్వయంగా మంత్రులు ఎనౌన్స్ చేస్తూ వచ్చారు. ఈ ప్రభుత్వం కూడా అనేక సందర్భాలలో ఇన్‌పుట్ సబ్సిడీని వారం రోజులలో ఇస్తామని చెబుతూ వచ్చారు. మా గౌరవ మంత్రి శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డిగారు గాని, శ్రీమతి పరిటాల సునీతమ్మగారు గాని వాళ్లందరూ కూడా జెడ్.పి. మీటింగులో ప్రత్యక్షంగా జెడ్.పి. సభ్యుల సాక్షిగా వారం లోపల ఇన్‌పుట్ సబ్సిడీని మంజూరు చేస్తామని చెప్పి చెప్పడం జరిగింది. ఒక అనంతపురం జిల్లాకే రూ.643 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ రావలసి ఉంది. పోయిన సంవత్సరం లెహర్ తుపాను, పైలిన్ తుపానుల కారణంగా గత ప్రభుత్వం కూడా 440 కోస్తా మండలాలలనే తుపాను ప్రభావిత మండలాలుగా గుర్తించడం జరిగింది. మొత్తం రాయలసీమంతా కూడా కరవు ప్రకటించింది. మాజిల్లాలో గత సంవత్సరం ఇది చాలా దారుణమైనటువంటి కరవు. 17 సంవత్సరాలలో 13 సంవత్సరాలు కరవు వచ్చిందని ప్రభుత్వమే చెబుతున్నప్పుడు, అనంతపురం జిల్లాని దత్తత తీసుకుంటామని చెబుతున్నప్పుడు, ఈ రోజు రూ.643 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కాలేదని ఏవిధంగా చెబుతున్నారని ఈ సందర్భంగా మంత్రిగారిని అడుగుతున్నా. ఇది చాలా సీరియస్ విషయం. ఇది రైతుల పొట్టలు కొట్టడం, రైతులకు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదు. ఇది ఒక దుష్ట సాంప్రదాయం. దీనిలో కూడా రూ.6000లు కేంద్రమిస్తే, రూ.4000లు రాష్ట్రమివ్వాలి. 60 శాతం కేంద్రంనుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం డైవర్ట్ చేసిందా? మరి ఎందుకు వినియోగించలేకపోతోందనే విషయాన్ని మీరు మానవతా దృక్పథంతో స్పందించాల్సిన విషయం.

మిస్టర్ స్పీకర్ః చాంద్ బాషా గారూ.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి) ః అధ్యక్షా, ('ఇంకెన్నాళ్ళు ఈ పరిహాసం' అన్న శీర్షికతో ఆంధ్రజ్యోతి దినపత్రిక, జిల్లా ఎడిషన్‌లో ప్రచురించబడిన వార్త గౌరవ సభాపతికి మరియు సభ లోని సభ్యులకూ చూపిస్తూ) 2013 సంవత్సరానికి ఇన్‌పుట్ సబ్సిడీ రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని సాక్ష్యాత్తు పేపరులో 'ఇంకెన్నాళ్ళు ఈ పరిహాసం' పేరుతో వార్తను ప్రచురించారు. దసరా అన్నారు, దీపావళి అన్నారు, సంక్రాంతి అన్నారు, శివరాత్రి అన్నారు. శివరాత్రి కూడా అయిపోయింది. ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైన రెండవ జిల్లా అనంతపురం. ఈ జిల్లా ఎడారి జిల్లా. ఆ జిల్లాకి ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్స్యూరెన్సు ఇవ్వడమనేది రైతులకు కొద్దిపాటి ఉపశమనం కలిగించే అంశం. ప్రతి సమావేశంలో పాలక పక్షంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా రైతన్నలకు అతి త్వరలోనే ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుంది, అతి త్వరలోనే క్రాప్ ఇన్స్యూరెన్సు వస్తుందంటూ హామీలు ఇచ్చారు. కానీ, గత ఏడాది రావలసిన రూ.676 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటిదాకా రాలేదు. **(బెల్)** అదేవిధంగా క్రాప్ ఇన్స్యూరెన్సు 226.36కోట్లు

కూడా రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారు, చాంద్ బాషాగారు మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీ విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. విశ్వేశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్‌ను రైతుల అకౌంట్స్‌లో జమ చేయలేదని ఈ సభ దృష్టికి తీసుకువచ్చారు. 4.19లక్షల రైతులకు వారి ఖాతాలలో 226.36వేల కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ సొమ్మును జమ చేయడం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీ విషయం వచ్చేసరికి 2008-09 సంవత్సరానికి 34.25 కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. 2010-11 సంవత్సరానికి 406.14 కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. 2011-12 సంవత్సరానికి 9962.05లక్షల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. 2012-13 సంవత్సరానికి 2,172.97లక్షలు ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. 2013-14 సంవత్సరానికి 1,25,127.48లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. గడిచిన 5 సంవత్సరాలుగా గత ప్రభుత్వ పాలనలో ఉన్నటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్ మొత్తం రూ.1377,02,89,000/-లు.

...

అపరిష్కృతంగా ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీని రెండు, మూడు దఫాలుగా ఇస్తామన్నారు. పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రూ.65 కోట్లు సబ్సిడీ ఇవ్వలేదనే విషయాన్ని గౌరవసభ్యులు శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారు గమనించాలి. గత ప్రభుత్వాల ఇన్‌పుట్ సబ్సిడీ, ఐదు సంవత్సరాల సబ్సిడీ కలిపితే మొత్తం రూ.1,377 కోట్లు చెల్లించకుండా అపరిష్కృతంగా ఉంది. 2014-15వ సంవత్సరానికి సుమారుగా రూ.718.12 కోట్లు పెండింగ్‌లో ఉంది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనిని వీలైనంత త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోనున్న ఇన్సూరెన్స్ చేయని రైతులకు, కరువు మండలాలుగా ప్రకటించిన ప్రదేశాలకు, పంట నష్టం జరిగిన రైతులకు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం input subsidy ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.894 is postponed at the request of the Hon'ble Member. Now question No.684, Minister for Transport.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ సిద్ధా రాఘవరావుః అధ్యక్షా, (ఏ) కి సమాధానం-అవునండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియంలోకి వచ్చి వారి నాయకుడు మాట్లాడడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Minister for Transport, please wait for a minute. Yes, Jagan Mohan Reddy Garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, 2004-05వ సంవత్సరానికి సంబంధించి మా ప్రియతమ దివంగతనేత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు. . . .

(ఈ సందర్భంలో అధికారపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

గౌరవమంత్రి గారు పది సంవత్సరాల క్రితం డేటాను తీసుకొని చదువుతున్నారు.

(ఈ సందర్భంలో పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వారి వారి స్థానాలలో వెళ్ళి ఆసీనులైయ్యారు)

2004-05వ సంవత్సరానికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మా దివంగతనేత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఇస్తూవచ్చారు. రెండవ, మూడవ, నాల్గవ జాబితాలలో వివాదాలున్నవి మాత్రమే మిగిలిపోయాయి. 2013వ సంవత్సరం నిజంగా ప్రత్యేక సంవత్సరం. ఆ సంవత్సరం పైలాన్, లెహర్ తుపానులు మరియు కరువులు వచ్చాయి. 2013వ సంవత్సరంలో వరుసగా మూడు తుపాన్లు, కరువులు వచ్చాయి. ఆ సంవత్సరంలో రైతులు అతలాకుతలం అవుతున్న పరిస్థితులలో, ప్రతి రాజకీయ నాయకుడు అనంతపురం జిల్లాకు వెళ్లి. . .

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు మరలా పోడియంలోకి వచ్చి వారి నాయకుడి ప్రసంగాన్ని కొనసాగించడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : సప్లిమెంటరీస్ అడగండి, సమాధానం ఇస్తారు. He is answering the question. You cannot give speeches. You can only register your protest. Now, please go back to your seats. The Question Hour is meant for answers and clarifications, you cannot go on giving speeches. ప్రశ్నకు సంబంధించిన వివరణలు మంత్రి గారిని అడగండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

గత ప్రభుత్వానికి సంబంధించిన వివరాలు మంత్రి గారు చెబుతుంటే దానికి మీ (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) నాయకుడు ప్రతివాదాలు చేస్తూ, ప్రసంగాలు చేయరాదు. దానికి నిరసన తెలపాలి తప్ప ప్రసంగాలు చేయరాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

Put your supplementaries , yes, you can do that. But no speeches. If you want, yes, you can register your protest.

(ఈ సమయంలో పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వారి వారి స్థానాలలో వెళ్ళి కూర్చున్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడడానికి కనీసం ఐదు నిమిషాలు కేటాయించమని కోరుతున్నాను. ఐదు నిమిషాలు సమయం మాట్లాడానికి అవకాశం ఇచ్చే స్వేచ్ఛ మీకు ఉంది అధ్యక్షా. ఎందుకు నిరసన చేస్తున్నామో మాట్లాడే బాధ్యత మాకు ఉంది. నిరసన తెలిపే సందర్భంగా ఐదు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం కల్పించే బాధ్యత, కర్తవ్యం మీపై ఉంది అధ్యక్షా. మాట్లాడడానికి సమయం కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయం. We are definitely not yielding. Allotting time to the Member is the responsibility of the Chair.

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారూ, మాట్లాడానికి సమయాన్ని కేటాయించడం సమస్య కాదు. సంబంధిత విషయం గురించి మాట్లాడడం ముఖ్యం. It is not the question of time, మీరు ఏమి మాట్లాడాలో సప్లిమెంటరీస్ అడగండి. Time allotment is the discretion of the Chair.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, 2013వ సంవత్సరం నిజంగా ఒక ప్రత్యేక సంవత్సరం. . .

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Again you are giving speeches. నిరసన తెలుపండి. You can protest, but no speeches.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు మరలా వెల్‌లోకి, పోడియంలోకి వచ్చి వారి నాయకుడి ప్రసంగాన్ని కొనసాగించడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, 2013వ సంవత్సరంలో ఫైలాన్ తుపాను వచ్చింది.

(మైక్ కట్ చేయబడింది)

(పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తమ నాయకుడు మాట్లాడుతున్నప్పుడు మైక్ కట్ చేయరాదని ప్రసంగం కొనసాగే విధంగా చూడాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: No speeches please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు అకస్మాత్తుగా మైక్ కట్ చేస్తున్నారు. ఇది సబబుగా లేదు. 'ఏబిఎన్' టీవీ చానల్‌కు సభా ప్రత్యేక్ష ప్రసారాలు చేసే అవకాశం కల్పించారు. నేను మాట్లాడేటప్పుడు మైక్ కట్ చేయడం చాలా అన్యాయం అధ్యక్షా. మైక్ ఆన్‌లో ఉండగా మాట్లాడుతుంటే హఠాత్తుగా మైక్ కట్ చేస్తారు. మైక్ కట్ చేసిన విషయం తెలియకుండా మేము మాట్లాడుతున్నాం. ఎప్పుడుపడితే అప్పుడు మైక్ కట్ చేస్తున్నారు. ఇలా చేయడం భావ్యం కాదు.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : మీరు ఏ విషయంపై నిరసన తెలుపనున్నారో ఆ విషయం గురించి చెప్పండి. 'నిరసన' తెలపడం 'ప్రసంగం' చేయడం కాదు.

SRI Y.S.JAGAN MOHAN REDDY: Sir, when the Opposition Party is registering a protest, you should allot at least 5 minutes of time. We need at least five minutes time to say as to why we are registering a protest. ఇది చాలా దుర్మార్గం అధ్యక్షా.

MR.SPEAKER: It is not correct.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, 2013వ సంవత్సరం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా ఒకే సంవత్సరంలో......

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Again you started giving a speech.

SRI Y.S.JAGAN MOHAN REDDY: Sir, we are not going to yield. నిరసన తెలిపేటప్పుడు మాట్లాడడానికి ఐదు నిమిషాల సమయం మీరు తప్పకుండా ఇవ్వాలి.

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మిస్టర్ స్పీకర్ : ప్రతిపక్ష నాయకుడి హోదాలో మీరు మాట్లాడేటప్పుడు 'దుర్మార్గం' అనే పదం 'సభలో ఉపయోగించని పదం' అది. It is an unparliamentary word. ఇటువంటి పదాలు సభలో మీరు ఉపయోగించరాదు. Confine yourself to Protest.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, 2013వ సంవత్సరంలో. . .

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : మరలా మీరు అదే విషయాన్ని ఉటంకిస్తున్నారు. ఇది పద్ధతి కాదు.

( సభలో అధికార, విపక్షాల వాదోపవాదాలు కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, వినే ఓపిక లేకపోతే ఎలా? 2013వ సంవత్సరంలో. . . . .

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు చెప్పిన సమాధానం మీకు నచ్చకపోతే నిరసన తెలపండి.

SRI Y.S.JAGAN MOHAN REDDY: Sir, we are not yielding.

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: That's O.K. మీరు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) సభను ఆజ్ఞాపించకండి. ఈ సందర్భంలో ప్రసంగానికి సమయం కేటాయించడం సమస్య కాదు. మీరు నిరసన తెలుపండి. ప్రొటెస్ట్ చేయండి.

(సభలో అధికార, విపక్షాల వాదోపవాదాలు కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పిన విధంగా, 2013వ సంవత్సరంలో. . .

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం తరపున మంత్రి గారు చెప్పిన సమాధానం మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) నచ్చకపోతే నిరసన తెలుపండి. ఎక్కువ సమయం ప్రసంగించడానికి అవకాశం ఇవ్వలేను.

(పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వారి నాయకుడి ప్రసంగాన్ని కొనసాగించడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

దయచేసి మీమీ (పోడియంలోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) స్థానాలలో వెళ్ళి కూర్చోండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ పోడియంలోనుంచి మాట్లాడుతూ ఏ కారణంగా నిరసన తెలుపుతున్నామో తెలుపడానికి మాట్లాడే అవకాశం మా నాయకుడికి కల్పించాలని సభాపతిని కోరసాగారు)

ప్రొటెస్ట్ చేయండి కాని ప్రసంగించవద్దండి.

(సభలో అధికార, విపక్షాల వాదోపవాదాలు కొనసాగింపు)

Kindly go back to your seats.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

దయచేసి కూర్చోండి. ప్రభుత్వం తరపున నేను వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నాననడం సరికాదు. మంత్రి గారి సమాధానం నచ్చకపోతే ప్రొటెస్ట్ చేయండి.

(ఈ సందర్భంలో 'స్పీకర్ గారి పక్షపాత వైఖరి నశించాలి' 'ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడానికి అవకాశం కల్పించాలి' అంటూ పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు నినాదాలు చేయసాగారు)

చరిత్ర చెప్పుకుంటూ పోతే ఎలా? మీరు ప్రొటెస్ట్ చేయండి. దయచేసి సహకరించండి. Please go back to your seats.

…

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

దయచేసి కూర్చోండి.

(కొంతమంది అధికారపక్ష సభ్యులు వాళ్ల స్థానాల వద్ద నిలబడి ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి నిరంకుశ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు.)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'స్పీకర్ గారి ఏకపక్ష వైఖరి నశించాలి', 'ప్రతిపక్షనాయకుడికి మైకు ఇవ్వాలి' అంటూ సభలో నినాదాలు చేయసాగారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' రైతు వ్యతిరేకి చంద్రబాబు డౌన్, డౌన్ ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

(శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

MR.SPEAKER: No speeches. ప్లీజ్ దయచేసి కూర్చోండి. Please listen to me. Confine yourself to protest please.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, 2013 ఎంత భయానకమంటే...

(సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: It is not correct.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, కనీసం ఏం జరిగిందనేది కూడా వినే ఓపిక లేకపోతే ఎలా? 2013 ఎంత భయానకమైన సంవత్సరమంటే..

మిస్టర్ స్పీకర్ః జగన్ మోహన్ రెడ్డిగారు, నేను చెప్పేది వినండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః కరువు కారణంగా..

మిస్టర్ స్పీకర్ః జగన్ మోహన్ రెడ్డిగారూ.....

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నేను జరిగిన విషయాలు చెప్తున్నాను. జరిగిన విషయాలు చెప్తూ ఉంటే.....

మిస్టర్ స్పీకర్ః మీరు మీ పరిధిలో మాట్లాడండి. మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః జరిగిన నష్టాల గురించి చెప్తున్నాం. ఆరోజు రాజకీయ నాయకులు ఏమి చెప్పారనేది కూడా చెప్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః జగన్ మోహన్ రెడ్డిగారు, నేను చెప్పేది వినండి, గత సంవత్సరాల్లో క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వకపోవడానికి, సివియర్ డ్రౌట్ గురించీ, మీకేమి సంబంధం?

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అదేంటి అధ్యక్షా, మాకేం సంబంధం అని అంటారేంటి? ప్రభుత్వం స్పందించకపోతే ఇంకెవరు స్పందిస్తారు? I will not take more than five minutes.

MR.SPEAKER: No, No.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః మీరు టైమ్ చూడండి, నేను ఐదు నిమిషాలకంటె ఎక్కువ సమయం తీసుకోను.

MR.SPEAKER: It's not the question of time. You have to confine yourself to register the protest. Don't elaborate your speeches.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మీరు ఇక్కడ టైమ్ వృథా చేసేకంటే, మాట్లాడడానికి నాకు ఐదు నిమిషాలు ఇస్తే అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ః సమయాన్ని మీరు వృథా చేస్తున్నారు. నేను కాదు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః ఆ తరువాత మేము ప్రొటెస్ట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః మీరు కన్‌ఫైన్ చెయ్యండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఏం జరుగుతోందంటే ప్రొటెస్ట్ చేసి మేము వెళ్లిపోయిన తరువాత అటువైపు వాళ్లకి మైకు ఇచ్చి అర్ధగంట వాళ్ల చేత తిట్టిస్తారు. దానికి మాత్రం టైమ్ ఉంటుంది. మాకు మాత్రం ఐదు నిమిషాలు ఇవ్వడానికి టైమ్ ఉండదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీకు ఇచ్చాను.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః ఎంత అన్యాయం అధ్యక్షా,

MR. SPEAKER: Signatories కాని వాళ్లకి కూడా అవకాశం ఇచ్చాను.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః 2013వ సంవత్సరంలో ఒకే సంవత్సరంలోనే తుపాన్లు, కరువు వచ్చాయి. 119 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీరు ఉండండి, మీరు సమాధానం చెబుతున్నారా? ప్రొటెస్ట్ చేస్తున్నారా?

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ప్రొటెస్ట్ చేసేటప్పుడు ఎందుకు చేస్తున్నామో తెలియజేయాలి కదా........

మిస్టర్ స్పీకర్ః దయచేసి వినండి. మీరు సమాధానం చెబుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః ఆ సంవత్సరం మూడు తుపానులు వచ్చాయి, కరవు వచ్చింది, అయినా కూడా ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వము అంటున్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీరు ప్రశ్న వేయకుండా సమాధానం చెబుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిః ఎన్నికల ముందు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ప్రతి పార్టీ వాగ్దానం చేసింది.

మిస్టర్ స్పీకర్: మీరు సమాధానం ఎవరికి చెబుతున్నారు? మీరు ప్రశ్న వెయ్యండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి: ఎన్నికలు అయిపోయిన తరువాత రైతులను నట్టేట ముంచుతున్నారు.

మిస్టర్ స్పీకర్: దయచేసి ప్రొటెస్ట్ చెయ్యండి. మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి: 2013కి సంబంధించిన సబ్సిడీ రూ.2173 కోట్లు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: జగన్ గారూ, మీరు సమాధానం చెబుతున్నారు. సమాధానం చెప్పవలసిన అవసరం మీకు లేదు. వాస్తవంగా ప్రభుత్వం చెప్పింది నచ్చకపోతే, ప్రొటెస్ట్ చెయ్యండి. నో, మీరు ప్రశ్నకు సమాధానం చెబుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి: ఎందుకు జరుగుతుందో చెప్పకపోతే ఎట్లా అధ్యక్షా? ఐదే ఐదు నిమిషాలు చెబుతాం. అంతకన్నా చెప్పం. పైలిన్ తుపాను వల్ల, 2013 అక్టోబరు కరవులు వచ్చాయి.

(అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER: No, ఉండండి ప్లీజ్.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి: కరవు వచ్చింది, ఇన్‌పుట్ సబ్సిడీని.......

మిస్టర్ స్పీకర్: నో..., నో స్పీచెస్. ఓన్లీ ప్రొటెస్ట్. విషయం చెప్పకుండా మీరు సమాధానం చెబుతున్నారు. మీకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట) : (మైకు లేకుండా) ఒకసారి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: వాస్తవంగా ప్రొటెస్ట్ చెయ్యండి. మీరు ప్రశ్నకు సమాధానం చెబుతున్నారు. నో మీరు ప్రొటెస్ట్ చెయ్యండి. మీరు సమాధానం చెబుతున్నారు. మంత్రిగారు

చెప్పినది నచ్చకపోతే మీరు ప్రొటెస్ట్ చేసి వెళ్లాలి. కానీ మీరు సమాధానం చెబుతున్నారు. మీరు స్పీచ్ ఇస్తున్నారు.

శ్రీ జ్యోతుల నెహ్రూః (మైకు లేకుండా) మేము ఏదైనా మాట్లాడతాం, ప్రొటెస్ట్ చేయమని చెబుతాం.

మిస్టర్ స్పీకర్ః ఎట్లా మాట్లాడతారు మీరు? ఏదైనా మాట్లాడతాం. ఆకాశం కింద ఏది ఉన్నా మాట్లాడతాం అని నిన్న కూడా అన్నారు. అది కరెక్ట్ కాదు. ఏది మాట్లాడినా రిలవెంట్‌గా మాట్లాడాలి. మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడే ప్లేస్ కాదు కదా ఇది.

శ్రీ జ్యోతుల నెహ్రూః (మైకు లేకుండా) ఏదైనా రిలవెంట్‌గానే, రెండు పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చాం. ఆయనను మాట్లాడనివ్వండి.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడేది కాదు ఇది. He should be relevant. దయచేసి కూర్చోండి. ప్రొటెస్ట్ చెప్పమనండి, ఆ గవర్నమెంటుది మీకు ఏమి సంబంధం? ప్లీజ్ గో బ్యాక్, ఆయన ప్రొటెస్ట్ చెప్పడం లేదు.

(అప్పటికే పోడియం వద్ద ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'మహిళా ద్రోహి–చంద్రబాబు' , 'రైతు ద్రోహి–చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పోడియంను చుట్టుముట్టారు.)

MR.SPEAKER: The House is adjourned for 10 minutes.

(Then the House adjourned at 11.19 a.m.)

…

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉదయం 11.22నిమిషాలకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

MR.SPEAKER: **The remaining questions are deemed to have been answered.**

**L.A.Q.No. 684 (46) (Starred) Sri Kakani Govardhana Reddy**

Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

a) Whether it is a fact that works have been sanctioned for the repairs and widening of Podalakuru Sangam road in Sri Potti Sri Ramulu Nellore District.

b) The stage at which the works stand at present ; and

c) The time by which the said works will be completed.?

Minister for Transport, (Roads) & Buildings (R-III) (Sri Siddha Raghava Rao)

a) Yes, Sir, administrative sanction was accorded vide G.O.Rt.No. 1295, Dt. 7.12.2013.

b) b) & c) work could not be grounded, due to model code of conduct of General Elections 2014. Thereafter, due to enhancement of SSR, revised estimate is necessary and same is under preparation.

**L.A.Q.No. 895 (47) (Starred) Sri Nallamilli Ramakrishna Reddy.**

Will the Minister for Agriculture be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that ryots in East Godavari have sustained loss of Rs. 10 crores as black gram crop raised by them with the seeds of PU-31 variety supplied by the A.P. Seeds Corporation has been infected with yellow mosaic virus (Pallaku);

b) If so, whether there is any proposal to provide assistance to those ryots; and the action taken or to be taken against the dealer, who supplied the seed?

Minster for Agriculture and Co-operation (AGRI.II) (Sri Prathipati Pulla Rao)

a) It is brought to the notice of the Government that Blackgram crop (PU-31) was damaged in 557.4 Acres by Yellow Mosaic Virus (YMV) in Rangampet Mandal of East Godavari District.

b) Action has been initiated by issuing a notice to APSSDC. Further action will be taken accordingly.

(వైఎస్సార్ సీపీ సభ్యులు 5నిమిషాలు మైకు ఇవ్వమని గౌ.సభాపతిని కోరారు)

(వైఎస్సార్ సీపీ సభ్యులు వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలంటూ పదే పదే నినాదాలు చేశారు.)

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER: **All the papers included in the agenda are deemed to have been laid on the table of the House**.

## PAPERS LAID ON THE TABLE

1. A copy of Annual Report of Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2012-2013 as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of Annual Report of Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2013-2014 as required under Section 619-A(13) of the Companies Act, 1956.

3. A copy of 40th Annual Report and Accounts of Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the year 2012-2013 as required under Section 619-A(3) of the Companies Act, 1956.

MR.SPEAKER**: Rule 344 is postponed.**

**Now, we will take up zero hour.**

## ZERO HOUR

మిస్టర్ స్పీకర్: జయనాగేశ్వర రెడ్డిగారూ.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, మా ఎమ్మిగనూరు నియోజక వర్గంలో రైతులకు ఆహారధారమైనటువంటి శ్రీ గురు రాఘవేంద్ర ప్రాజెక్టు 50వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాల్సి ఉన్నప్పటికి, కొన్ని సంవత్సరాలుగా సాగునీరు రాని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మా మంత్రిగారు చొరవ తీసుకొని దాదాపుగా 26వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: ప్రతి పక్ష సభ్యులు మాట్లాడే పద్ధతి బాగోలేదు. దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

(వైఎస్సార్ సీపీ సభ్యులు **'మహిళా ద్రోహి-చంద్రబాబు'** అని పదే పదే నినాదాలు చేయసాగారు.)

దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు 'ఇన్‌పుట్ సబ్సిడీ , రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలని, మహిళా ద్రోహి-చంద్రబాబు' అంటూ పదే పదే నినాదాలు చేయచుండగా అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడసాగింది.)

MR.SPEAKER: Now, the House is adjourned for ten minutes.

**(The House then adjourned at 11.27 a.m. for ten minutes.)**

...

**(స్వల్ప విరామం అనంతరం సభ ఉదయం 11.50 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

మిస్టర్ స్పీకర్ః నౌ జీరో అవర్.........

శ్రీ బి.జయ నాగేశ్వర రెడ్డిః అధ్యక్షా, మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రైతులకు ప్రాణాధారమైన గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు సంబంధించిన విషయమిది. 50 వేల ఎకరాలకు సాగు నీరందించే ఈ ప్రాజెక్టు గురించి గత సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు మంత్రి గారి చొరవతో పులచింత, నూగునూరు ఎత్తిపోతల పథకాలకు దాదాపు 26 వేల ఎకరాలకు సాగునీరందించడం జరిగింది. అయితే ఇంకా చిలకలడోన పథకం పెండింగులో వుంది. కాబట్టి మంత్రి గారు దానికి కూడా సాగునీరందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి (పుంగనూరు)ః అధ్యక్షా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పూల వీధిలో వున్న ముస్లిం సోదరులు డొనేషన్లు వేసుకొని ఒక మసీదును నిర్మించుకున్నారు. ఆ మసీదు ముందు మునిసిపాలిటీ డ్రైనేజి పోతుంటే దానిపై వాళ్లే స్లాబ్ వేసుకొని వరండా నిర్మించుకోవడం జరిగింది. అయితే అక్కడి మునిసిపల్ కమీషనర్ మత

ఘర్షణలు చెలరేగే విధంగా ఆ మసీదును డ్యామేజీ చేయడం జరిగింది. దానితో ముస్లిం మైనారిటీలు మొన్నా, నిన్నా ధర్నాలూ, హర్తాళ్లూ చేయడం జరిగింది. దానిపై ఆ నియోజకవర్గ శాసన సభ్యులు మరియు మంత్రి గారైన బి. గోపాల కృష్ణా రెడ్డి గారు తక్షణమే స్పందించి సంబంధిత అధికారుల మీద తగిన చర్యలకు ఆదేశించాలని నేను కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకోమని కోరడం జరుగుతుంది.

శ్రీ బి.కె.పార్థ సారథి (పెనుకొండ)ః అధ్యక్షా, పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలం, నడింపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పోలేపల్లి గ్రామంలో దాదాపు 175 కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే అక్కడున్న ఎలవ కులస్థులకు బీసీ డీ గ్రూపు కింద కులధృవీకరణ పత్రాలివ్వడం లేదు. అయితే పక్కనున్న కర్నాటక రాష్ట్రంలో వాళ్లను బీసీ-డి గ్రూపు కింద గుర్తించి సర్టిఫికెట్లు యివ్వడం జరుగుతున్నది. వాళ్లకు వెనుకబడిన తరగతుల కింద కులధృవీకరణ పత్రాలివ్వడం లేదని చాలా కాలం నుంచి ఆందోళన చేస్తున్నారు. కర్నాటక రాష్ట్రంలో మాదిరిగా తమను బీసీ–డీ గ్రూపు కింద నవ్యాంధ్ర ప్రదేశ్‌లో కూడా గుర్తించి ఆ మేరకు కులధృవీకరణ పత్రాలివ్వాలని వాళ్లు కోరుతున్నారు. కాబట్టి వారి కోరిక మేరకు ఆ కులస్తులకు బీసీ డీ గ్రూపు కింద గుర్తించి కులధృవీకరణ పత్రాలు యివ్వాలని నేను సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లా రావు (చిలకలూరిపేట) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్య నిమిత్తం సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ కె. సంజీవయ్య (సూళ్ళూరుపేట)ః అధ్యక్షా, మా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దొరవారి సత్రం, సూళ్లూరు పేట, తడ మండలాలలో గత మూడు సంవత్సరాలుగా సరియైన వర్షాలు లేనందువల్ల తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొని వుంది. పైగా ఆ ప్రాంతాలు సముద్ర తీర ప్రాంతాలు కాబట్టి నీటి ఎద్దడి చాలా తీవ్రంగా వుంది. విచిత్రమైన పరిస్థితి ఏమంటే 20 అడుగుల లోతులో మాత్రమే బావుల్లో కాని, బోర్లలో కాని తాగు నీరు లభ్యమవుతుంది. అంతకంటే లోతుకెళితే ఉప్పునీరు వస్తుంది. అట్లాగే మా దగ్గర సమగ్రమైన నీటితీరువా కూడా లేదు. తెలుగు గంగ నుంచి మా జిల్లాలోని కండలేరు ప్రాజెక్టు ద్వారా తమిళనాడులోని పూండీకి తాగునీరిస్తున్నారు కాని మా నియోజకవర్గంలోకి ఆ నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని సంబంధిత మంత్రి గారికి గతంలోనే విన్నవించాము. కాబట్టి మా నియోజకవర్గంలోని నీటియెద్దడి మీద తగిన చర్య తీసుకోవాలని సంబంధిత మంత్రి గారికి మీ ద్వారా

విన్నవిస్తున్నాను. అట్లాగే నా నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా వుంది. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ కోసమని దాదాపు పది కిలో మీటర్ల దూరం వరకు మట్టి రోడ్లను వేయటం వలన వర్షా కాలంలోని మూడు నాలుగు నెలల కాలం ఆ రోడ్లన్నీ బురదమయంగా మారి పోయి ప్రజలు బురదలో నడవడానికి చాలా ఇబ్బందులు పడే పరిస్థితి వుంది. అవి పంచాయితి రాజ్ కిందకు వస్తాయో లేక ఆర్ అండ్ బి కిందకు వస్తాయో నాకు తెలియదు. రెండు శాఖలకు ఒకే మంత్రి గారు కాబట్టి వాటిని బీటీ రోడ్లుగా మార్చాలని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాను.

శ్రీ వి. హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం): అధ్యక్షా, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 58 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా ఐదారు సంవత్సరాల క్రితం మార్చారు. అయితే 29 పాఠశాలకు మాత్రమే దాదాపు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. మిగతా 29 పాఠశాలలకు ఇంకా నిధులు మంజూరు చేయలేదు. వాటికి కూడా నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చెయ్యాలని కోరుతున్నాను. అట్లాగే వడ్డిపాలెం అనే గ్రామలోని పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు దాదాపు 200 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ ఒకే ఉపాధ్యాయుడున్నాడు. గ్రామస్థులు అక్కడ నలుగురు ఉపాధ్యాయులలను నియమించాలని కోరుతున్నారు. కాబట్టి దానిపై తగు చర్య తీసుకోవాలని మీ ద్వారా సంబంధిత మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబధిత శాఖ మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి.శ్రీనివాసులు రెడ్డి (కోవూర్): అధ్యక్షా, ఇది ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించిన అంశం. మా నెల్లూరు జిల్లాలోని ముదివర్తి నుంచి ముదివర్తిపాలెం మధ్యలో ఒక చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం గత పది సంవత్సరాల నుంచి మా అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇది రెండు మండలాలకు సంబంధించిన అంశం. ఆ చెక్‌డామ్ నిర్మాణం వలన రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారి దూరం కూడా తగ్గుతుంది. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. రెండు మండలాల ప్రజల సౌకర్యార్థం గత పది సంవత్సరాలుగా పరిశీలనలో వున్న ఆ చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమ మహేశ్వర రావు (మైలవరం)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్.రఘురామి రెడ్డి (మైదుకూరు)ః అధ్యక్షా, ఇది శాసన సభ్యుల ప్రివిలేజ్‌కు సంబంధించిన అంశం. మొన్న ఫిబ్రవరి 27వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు గండికోట జలాశయానికి వస్తున్నారని, మీరంతా రావాలని జిల్లా కలెక్టర్ గారు మాకు ఆహ్వాన పత్రం పంపించడం జరిగింది. వేదిక -గండికోట జలాశయం, కొండాపూర్ దగ్గర.... అందరూ ఆహ్వానితులే ...... ఇట్లు, కె.వి.రమణ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అని ఆహ్వాన పత్రం పంపించారు. దానితో మేం ఏడుమంది శాసన సభ్యులం ఒక శాసన పరిషత్తు సభ్యులు మొత్తం ఎనిమిది మందిమి అక్కడికి వెళ్తుండగా మార్గ మధ్యలోనే ఇద్దరు డిఎస్పీలు, పది మంది ఇన్స్‌పెక్టర్లు, దాదాపు 200 మంది పోలీసులు అడ్డుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు రావడానికి వీల్లేదు కలెక్టర్ గారు మిమ్మల్ని రావద్దన్నారు. మిమ్మల్ని అడ్డుకోమని చెప్పడం జరిగిందన్నారు. ఆహ్వానం పంపించడం ఎందుకు? ఆహ్వానించి మధ్యలో అడ్డుకోవడం ఎందుకు? ఇది ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను. దాదాపు ఏడెనిమిది మంది శాసన సభ్యులను ఈ విధంగా ఆహ్వానించి కించపరచడమెందుకు? ఇది శాసన సభ్యుల ప్రివిలేజ్‌కు సంబంధించిన అంశంగా మేము 168 కింద నోటీసు ఇస్తున్నాము. తప్పకుండా దీనిని అడ్మిట్ చేసుకొని దయచేసి తగు విచారణ జరిపి వాస్తవాలను తెలుసుకొని బాధ్యులను శిక్షించాలని కోరుతున్నాను. ( అంటూ గౌరవ సభాపతికి పంపించారు. )

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ....

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః

అధ్యక్షా, if it is a Privilege Motion, then, it has to be sent to the Hon'ble Speaker.

...

శ్రీ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు (వినుకొండ)ః అధ్యక్షా, వినుకొండ నియోజకవర్గంలో బొల్లాపల్లి, నూజెండ్ల మండలాలలో భూగర్భజల మట్టం బాగా పడిపోయింది. ఇపుడు 600 అడుగుల లోతువరకు బోరువేసిన కూడా నీరు లభ్యం కావడం లేదు. గతంలోకన్నా ప్రస్తుతం భూగర్భజలమట్టం బాగా పడిపోయింది. అదే విధంగా మా నియోజకవర్గంలోని చెరువులకు మరమ్మతులు చేసేందుకు అంచనాలతో ప్రతిపాదనలు పంపిస్తున్నాం. కాబట్టి వాటిపై దృష్టి పెట్టి చెరువుల మరమ్మతులకు నిధులు కేటాయించి ప్రజల దాహార్తిని తీర్చమని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య కూడా చాలా తీవ్రంగా ఉంది. కాబట్టి తాగునీటికోసం చెరువులను నింపి, భూగర్భజలాలు పెరిగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది వాస్తవం. దాని మీద వెంటనే చర్యలు తీసుకొంటాం.

శ్రీ బి.అశోక్ (ఇచ్ఛాపురం): అధ్యక్షా, మా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని మూడు మండలాలలో 22 మత్స్యకార గ్రామాలున్నాయి. ఆ మత్స్యకారులు చేపలవేటకు పాత పద్ధతుల్లో చిన్న చిన్న నాటుపడవల మీద సముద్రంలో డీప్ వాటర్‌లోకి వెళ్లలేకపోతున్నారు. మా నియోజకవర్గంలోని మత్స్యకారులకు ఆయిల్ ఇంజన్లు పడవలకు ఏర్పాటుచేసుకొనేందుకు సరఫరా చేయాలని కోరుతున్నాను. తద్వారా డీప్‌వాటర్‌లో మత్స్యకారులు చేపలవేటకు వెళ్లి వారి ఆదాయం పెరిగేందుకు అవకాశం ఉంటుంది కాబట్టి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్): అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం నెల్లూరు జిల్లాకు సంబంధించినది, చాలా ముఖ్యమైనది. జీరో అవర్‌లో ప్రస్తావించే అంశంలాగా భావించకుండా ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో తడ నుంచి కావలివరకు జాతీయ రహదారిపై ప్రతి 60 కి.మీ.లకు ఒక టోల్ గేటు ఉంది. ఇటీవల నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో వెంకటాచలం టోల్ గేటు నుంచి 16 కి.మీ. తరవాత కొత్తగా టోల్ గేటు నిర్మాణం చేపట్టారు. టోల్ గేటు నిర్మాణానికి ఏ విధంగా అనుమతి వచ్చిందో నాకు తెలియదు, కానీ దీని మీద అన్ని రాజకీయపక్షాలు స్పందించాయి. మా జిల్లా మంత్రి శ్రీ నారాయణగారు చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, అలా టోల్‌గేటు ఏర్పాటుచేయడం పద్ధతి కాదని, ఆ టోల్‌గేట్ నిర్మాణం నిలిపివేయాలని ఎన్‌హెచ్‌ఎఐకు లేఖ రాశారు. శాసనసభ్యులుగా మేం కూడా ఇప్పటికే లేఖలు రాసినా పని మాత్రం జరుగుతున్నది. ఈ రోజు అర్ధ రాత్రి నుంచి అనగా 13వ తేదీ రాత్రి 12.00 గంటల నుంచి టోల్ వసూలుచేసుకోవచ్చు. ఈ రోజు గనుక ఆ టోల్ వసూలు ఆపకపోతే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నియమాల ప్రకారం దానిని ఎప్పటికీ ఆపలేం. నెల్లూరు నగర కార్పోరేషన్ పరిధిలో 60 కి.మీ. తరవాత కేవలం 16 కి.మీ. మాత్రమే ఉంటే అక్కడ టోల్ గేట్ పెట్టి టోల్ వసూలు చేయడం నెల్లూరు ప్రజలపై భారం మోపడమే. ఈ విషయం యుద్ధప్రాతిపదిక ప్రభుత్వం స్పందించాలి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారు, జిల్లా మంత్రిగారు లేఖ రాశారు. ముఖ్యమంత్రిగారు 9వ తేదీన పర్యటించినపుడు కూడా జిల్లా రైతులు కూడా ముఖ్యమంత్రిగారికి విన్నవించినపుడు వారు కూడా మంచిది కాదని చెప్పారు. ఈ అర్ధరాత్రి నుంచి అక్కడ టోల్ వసూలు కాబోతున్నది. కాబట్టి ఈ రోజు సాయంకాలం లోపు

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కనుక ఆ టోల్ వసూలును ఆపుతున్నట్లుగా ఆదేశాలు జారీ చేపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని మరీ మరీ అభ్యర్థిస్తున్నాను.

శ్రీ శిద్ధా రాఘవరావు (దర్శి) : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సదరు విషయంలో ఈ రోజు వెంటనే ఎన్‌హెచ్‌ఎఐ అధికారులతో మాట్లాడి దాని మీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి.జయరాములు (బద్వేలు): అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం దళిత క్రైస్తవులకు సంబంధించినది. బద్వేలు పట్టణంలో సిఎస్ఐ చర్చికి సంబంధించిన దాదాపు 475 కుటుంబాలు సుమిత్రానగర్ ప్రాంతంలో ఉన్నాయి. పేద విద్యార్థులకోసం ఒక పాఠశాల, హాస్టల్ 1952 నుంచి నడుస్తున్నాయి. అక్కడ వివిధ సర్వే నంబర్లలో 6.69 ఎకరాలను జీవో నంబరు 25, తేది 8.1.1992 ద్వారా ఆ పాఠశాలకు కేటాయించారు. ఎకరాకు పది వేల రూపాయల చొప్పున నిర్ణయించగా రూ.70వేలు ప్రభుత్వానికి చెల్లించారు. కానీ జిల్లా కలెక్టర్ ఉన్నఫళంగా అందులోనుంచి 2.98 ఎకరాలను రీఅలియనేట్ చేస్తూ హాస్పిటల్‌కు దారికోసం కావాలంటున్నారు. ఈ విధంగా దళిత క్రైస్తవులకు సంబంధించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం దళిత క్రైస్తవులకు, మైనారిటీలపై చిన్నచూపుగా భావిస్తున్నాను. ఆ స్థలం ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోకుండా ఆపడంకోసం ఆ ప్రాంత ప్రజలు గత 26రోజులుగా నిరవధిక నిరాహారదీక్షలు చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వారి కోరికను మన్నించి వారి నిరాహారదీక్షను విరమింపజేయాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొంటాం.

శ్రీ నక్కా ఆనందబాబు (వేమూరు): అధ్యక్షా, 2013 అక్టోబర్‌లో అకాల వర్షాల వల్ల గుంటూరు జిల్లాలోని 4841 మంది చేనేత కార్మికులు నష్టపోయారు. జిల్లా కలెక్టరు కూడా ఆ విషయంలో ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. నా నియోజకవర్గంలోని ఐలవరం, భట్టిప్రోలు, అద్దేపల్లి మండలాలలో సుమారు వెయ్యి మంది చేనేత కార్మికులకు చెందిన మగ్గాలు, యార్న్ దెబ్బతినడంతో వారు చాలా నష్టపోయారు. అప్పటినుంచి వారికి అందించాల్సిన రూ.5000 పరిహారం మంజూరైనదని చెప్పి వారితో రూ.500లతో బ్యాంక్ అకౌంట్లు కూడా తెరిపించారు. కానీ ఈ రోజువరకు వారికి పరిహారం అందలేదు. కలెక్టర్ గారి నివేదికను హ్యాండ్‌లూమ్, టెక్స్‌టైల్ కమీషనర్ ద్వారా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమీషనర్‌కు పంపించారు. కానీ ఇప్పటికైనా వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకొంటాం.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి)ః అధ్యక్షా, కనిగిరి మునిసిపాలిటీ పరిధిలో ఈ మధ్య జాతీయ రహదారి విస్తరణ పని జరుగుతున్నది. పట్టణం మధ్యలో 120 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరణ పనులు మొదలయ్యాయి. రహదారిని 120 అడుగులకు విస్తరించడం ద్వారా రహదారికి రెండు వైపులా చాలా ఇళ్లు తొలగించాల్సి వస్తుంది. ఆ రహదారిలో స్థలం చాలా విలువైనది కాబట్టి పట్టణం మధ్యలోని రహదారిని పట్టణం వెలుపలి నుంచి మళ్లించినచో విలువైన స్థలం కాపాడినట్లు అవుతుంది. ఈ విషయంలో బాధితులు జిల్లా కలెక్టరుకు కూడా విన్నవించారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం చాలా ముఖ్యమైనది. కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామకృష్ణ గారు, ఇతర నాయకులు అనంతపురం జిల్లాల్లో శాంతియుతంగా ధర్నా, నిరాహారదీక్ష చేస్తుంటే వారిపై నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. మన రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు, కేంద్రం మన రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని వారు ధర్నాలు, నిరాహారదీక్షలు చేస్తుంటే వారిని అరెస్ట్ చేయడమే కాకుండా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టి పది రోజులు జైలుకు పంపించడం ఎంతవరకు ధర్మమని అడుగుతున్నాను. I am requesting the Home Minister to kindly come forward and make a statement on this. ఎందుకంటే నిరసన తెలపడం రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన హక్కు. మన రాష్ట్రానికి సంబంధించిన అంశంలో కేంద్రం సరిగా స్పందించలేదని మనం శాసనసభలో కూడా మాట్లాడుతున్నాం, కేంద్రాన్ని కోరుతున్నాం.

...

ఇటువంటి అంశం మీద ఏకంగా నాన్‌బెయిలబుల్ సెక్షన్స్ పెట్టి అరెస్టు చేసి 10 రోజుల పాటు జైల్లో ఉంచడం దారుణం. బహుశా మామూలుగా అయితే జీర్ అవర్‌లో వాకౌట్లు ఉండవు అనుకుంటాను. కానీ ఇక్కడ మాత్రం gravity of the issue తెలియజెప్పడం కోసం జరుగుతున్న అన్యాయాన్ని హైలెట్ చేయడం కోసం, రామకృష్ణ గారికి, ఇంకా అరెస్టు కాబడ్డ ఆ కమ్యూనిస్టు నాయకులకి తోడుగా నిలబడేందుకు మొత్తం వైఎస్ఆర్‌సీపీ ఎంఎల్ఏలు ఆయనకు సంఘీభావం తెలిపేందుకు ఈ సభ నుంచి ఈ జీరో అవర్ అయ్యే వరకూ వాకౌట్ చేస్తున్నాము.

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

## వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం
## (2015-2016)

MR.SPEAKER: Now, presentation of Agriculture and Allied Sector Statement (Budget) for 2015-2016 by Agriculture Minister.

(ఈ సందర్భంలో వాకౌట్ చేసిన వైఎస్ఆర్‌సీపీ సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశించి వారి వారి స్థానాల్లో కూర్చున్నారు)

( మ.12.15 ని.లకు గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయ సంబంధిత రంగాలకు సంబంధించిన బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని సభలో చదవడం ప్రారంభించారు)

# 2015-16 వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం

**గౌరవనీయులైన అధ్యక్షా! మరియు సభ్యులారా!**

2015-16 సంవత్సరానికి నేను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నాను.

2015-16 సంవత్సరానికి వ్యవసాయ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టడానికి నాకు అవకాశం కల్పించినందుకు తొలుత గౌరవ ముఖ్యమంత్రిగారికి, సభాధ్యక్షులవారికి ప్రతిష్ఠాత్మకమైన ఈ సభలోని గౌరవ సభ్యులకు నా ధన్యవాదాలు.

**లోకానికి వెలుగునిచ్చేది సూర్యుడైతే,**
**సమస్తజీవకోటి కడుపు నింపే అన్నదాత ఆకుపచ్చ సూర్యుడు**
**మట్టి నుండి బువ్వను పుట్టించే అపరబ్రహ్మ రైతన్న**
**ఆకుమడత పడిన అతని జీవితమును**
**బాగుపరచుటయే మా ప్రభుత్వ ధ్యేయం.**

కనుక వ్యవసాయ రంగం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తోడ్పాటునిచ్చే కీలకమైన రంగమని మా ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తున్నది. అందుకోసమై రైతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే విధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా రూపుదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

వ్యవసాయ రంగంలో తక్కువ మరియు ఎదుగుదల లేని ఉత్పాదకత, సరైన భూసార నిర్వహణ లేక, పెరిగిన కూలీల వ్యయం, పటిష్టమైన విస్తరణ యంత్రాంగం లేకపోవడం ఇత్యాది కారణాలవల్ల ఈ రంగం కొన్ని సంవత్సరాలుగా రైతులకు తక్కువ నికర ఆదాయాన్నిస్తుంది. దాదాపు ప్రతీ సంవత్సరం సంభవించే ప్రకృతి విపత్తుల కారణంగా ఈ రకమైన నష్టపరిమాణం రాష్ట్రంలో వ్యవసాయ సుస్థిరతకు ఒక పెద్ద సమస్యగా మారింది.

వీటితోపాటుగా తగినంత వ్యవసాయ మౌలిక సదుపాయాలు, నిల్వ సౌకర్యాలు తగినంతగా లేని కారణంగా దిగుబడులు అధికంగా వచ్చినప్పుడు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి ఉంది.

ఈ సందర్భంగా జాన్ ఎఫ్.కెన్నడీ సూక్తిని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

**‘‘ప్రతి ఒక్కటి చిల్లరగా కొని**
**మొత్తాన్ని టోకు (హోల్‌సేల్)గా అమ్మి**
**రెండు వైపులా నష్టపోయేది**
**మన ఆర్థిక వ్యవస్థలో రైతు ఒక్కరు మాత్రమే’’.**

రాష్ట్ర విభజన కారణంగా వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన ప్రధాన పరిశోధనా సంస్థలు, విశ్లేషణ ప్రయోగశాలలు అన్నీ ప్రాదేశిక స్థానం రీత్యా తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి.

వ్యవసాయ రంగంలో ప్రస్తుత సంవత్సరంలో వ్యవసాయ రంగం ఉత్పాదకత, ఆదాయం పెంచడంకోసం అవరోధాలను అధిగమించడానికి మేము చిత్తశుద్ధితో క్రమబద్ధమైన చర్యలను చేపట్టాము. అయినప్పటికీ కొన్ని సమస్యలకు మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరిష్కారాలు మరియు నిర్విరామ చర్యలు అవసరమున్నవి. అవరోధాలన్నింటిని తొలగించి వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతుల ఆదాయాన్ని పెంచే అన్ని చర్యలను తీసుకోవడానికి మా ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ప్రస్తుత సంవత్సరకాలంలో వర్షపాతంలో 36 శాతం లోటు ఉన్నప్పటికీ వ్యవసాయ రంగం 5.9 శాతం అభివృద్ధిని నమోదు చేసింది.

**అధ్యక్షా!**

**ఋణ ఉపశమన వాగ్దానాన్ని నెరవేర్చి**
**కర్షకుని ముఖంలో తృప్తిగా వెల్లివిరిసే చిరునవ్వుల కోసం..**
**రైతు కుటుంబాలలో నిజమైన ‘‘చంద్రోదయం’’ కోసం..**
**నిరంతరం శ్రమిస్తున్న అన్నదాతల ఆత్మబంధువు**
**మన ప్రియతమ ముఖ్యమంత్రి**
**మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి**
**రైతాంగము తరపున కృతజ్ఞతలు.**

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (NSSO) నిర్వహించిన ఇటీవలి సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 92.90% రైతులు రుణాల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. ఇది దేశంలోనే అత్యధికం. గౌరవనీయులైన ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా రైతుల దుస్థితికి చలించి 'రైతు రుణ ఉపశమన పథకం' ప్రకటించారు. కోటయ్య కమిటీ ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే ఉపశమనం చేయాలని సిఫారసు చేసినప్పటికీ, ఒక్కో కుటుంబానికి రూ.1.5 లక్షల వరకు రుణ ఉపశమనం చేయబడుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. విభజనానంతరం అనేక సమస్యలు ప్రత్యేకించి తీవ్రమైన వనరుల కొరత ఉన్నప్పటికీ రైతులకు సహాయపడాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం కట్టుబడి రుణ ఉపశమన పథకాన్ని అమలుచేసింది. (అధికారపక్ష సభ్యులచే హర్షధ్వానాలు) రైతులకు అత్యంత అధిక ప్రాధాన్యతనిచ్చి, రైతుల సంక్షేమానికి రుణ ఉపశమనం అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణించి, రైతు సాధికార సంస్థకు రూ.5,000 కోట్లను విడుదల చేశాం. ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేతమైన చర్యద్వారా రుణాల ఊబిలో ఉన్న లక్షలాది మంది రైతుల ముఖాలలో చిరునవ్వును తీసుకువచ్చి వ్యవసాయ మనుగడకు మార్గం సుగమం చేసింది. ఇందుకు అవసరమైన సమాచార సేకరణ, విశ్లేషణ ద్వారా రుణ ఉపశమనానికి అర్హులైన రైతులను గుర్తించడం చాలా క్లిష్టమైన ప్రక్రియ. అర్హుడైన ప్రతీ రైతు ఈ పథకం ద్వారా లబ్దిని పొందే విధంగా చేయడానికి క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతితో చేశాం.

2014, డిసెంబర్ నెలలో మొదటి దశలో 23.22 లక్షల కుటుంబాలకు చెందిన 40.50 లక్షల ఖాతాల పేరిట రూ.4689 కోట్ల మొత్తాన్ని బ్యాంకులకు జమ చేశాం. రూ.50,000లు రుణము ఉన్న ప్రతీ రైతుకు పూర్తిస్థాయి రుణ ఉపశమనం చేశాం. (హర్షధ్వానాలు) రైతులు పూర్తి సమాచారాన్ని ఇవ్వనిచోట అదనంగా రెండు నెలల సమయాన్ని ఇవ్వడమయింది. దీనివలన అర్హుడైన ప్రతీ రైతు ప్రయోజనాన్ని పొందుతాడు. రెండవదశ క్రింద 42.16 లక్షల ఖాతాలను ప్రాసెస్ చేస్తున్నాం.

ఉద్యానవన పంటల రైతులకు ఒక్కో ఎకరానికి రూ.10,000/- మేరకు సహాయాన్ని ఇవ్వాలని కూడా మా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల సభ్యులకు చేయూతనందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నష్టపరిహారాన్ని రూ.1.50 లక్షల నుండి రూ.5.00 లక్షలకు పెంచాం. కుటుంబసభ్యులకు రూ.3.50 లక్షల నష్టపరిహారం, వడ్డీ వ్యాపారులకు వారు రుణపడిన దాని నిమిత్తం రూ.1.50 లక్షలను చెల్లిస్తాం. (అధికారపక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

సంబంధిత అంశాలను పరిష్కరించడానికి వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు, సాగు వ్యయాన్ని తగ్గించేందుకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం క్రింద వివరించిన ప్రత్యేక చర్యలు చేపట్టింది.

1. **ప్రాథమికరంగ మిషన్: 'స్వర్ణాంధ్ర విజన్ 2029'**లో భాగంగా మా ప్రభుత్వం ప్రతీ రంగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) వాటాను పెంపొందించేందుకు 7 మిషన్లు, 5 గ్రిడ్లను, 5 కాంపెయిన్లను ప్రారంభించింది. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో సమగ్రాభివృద్ధిని సాధించడానికి ప్రాథమిక రంగ మిషన్‌ను ఏర్పాటు చేశాం.

అనంతపురం జిల్లాలో 2014, అక్టోబర్ 6వ తేదీన గౌరవనీయులైన భారత మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి సమక్షంలో, గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ప్రాథమిక రంగ మిషన్‌ను ప్రారంభించారు.

2013-14 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 1.29 లక్షల కోట్లు (27.84%) ఉంది. ఈ సంవత్సరంలోనే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం రూ.41,743 కోట్లు (8.99%), ఉద్యాన మరియు పట్టుపరిశ్రమలు రూ.33,513 కోట్లు (7.22%), పశుసంపద రూ.31,856 కోట్లు (6.86%), మత్స్యపరిశ్రమ రూ.17,499 కోట్లు (3.77%), మరియు అటవీ సంపద రూ.4,616 కోట్లు (0.99%) వాటాను కల్గివున్నాయి.

2015-16 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ప్రాథమికరంగ వాటాను గణనీయంగా పెంచాలని మా ప్రభుత్వ ఉద్దేశ్యం. సాంకేతిక భాగస్వామి (Knowledge Partner)గా వున్న ఇక్రిశాట్(ICRISAT)తో కలిసి వ్యవసాయము మరియు అనుబంధరంగాల్లో ఉత్పాదకత స్థాయిలను పెంచడానికి రైతుల ఆదాయాన్ని పెంచడంకోసం ప్రతిబంధకాలను అధిగమించడానికి ఒక సవివరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం.

ప్రాథమిక రంగంలో గణనీయమైన పెరుగుదలను నమోదు చేయడానికి దీని ఉపరంగాలైన వ్యవసాయంలో వరి, మొక్కజొన్న, ప్రత్తి, వేరుశనగ పంటలను; ఉద్యానవన రంగంలో మిరప, అరటి, మామిడి పంటలను; పశుసంపదలో పాలు, మాంసం, గ్రుడ్లు వంటి ఉత్పత్తులను; మత్స్యపరిశ్రమలో అన్ని సముద్రపు మరియు మంచినీటి చేపలను కీలకమైన వృద్ధివాహకాలుగా గుర్తించాం. వ్యవసాయంలో రెండంకెల వృద్ధిరేటును సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనిని సమగ్ర విధానం ద్వారా సాధించుటకు క్రింది పద్ధతులను అవలంబించబోతున్నాం. రైతులకు నికర రాబడులను పెంచడానికి ఆహారధాన్యాలు, వాణిజ్య పంటల ప్రాసెసింగ్ విలువ పెంచడానికి తగిన శ్రద్ధ చూపిస్తాం.

i. **ప్రాథమిక రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం** (PPP): వ్యవసాయం, అనుబంధ రంగాలలో అగ్రగామి అయిన సాంకేతిక విజ్ఞాన అధిపతులను ఆహ్వానిస్తూ, భాగస్వామ్యాల కలయిక ఏర్పరచుకోవడం కోసం 2015, ఫిబ్రవరి 4వ తేదీన ఇక్రిశాట్ సహకారంతో వ్యవసాయ శాఖ "నిపుణుల సంప్రదింపు వర్క్‌షాప్"ను నిర్వహించింది. వర్క్‌షాపుకు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు, ఇతర మంత్రులు కూడా హాజరయ్యారు.

ii. **సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం**(PPPIAD): పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం వ్యవసాయంలో జాతీయ, అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన కంపెనీలను ఆహ్వానించటానికి స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం (SFAC), భారతీయ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య (FICCI) రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సంయుక్తంగా విశాఖపట్నంలో 2015, ఫిబ్రవరి 24వ తేదీన "ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పెట్టుబడి అవకాశాలు"పై ఒక రోజు సదస్సును నిర్వహించాం. ఈ సదస్సులో 45 కంపెనీలు పాల్గొని, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో అనేకరకాల భాగస్వామ్యాలు, పెట్టుబడుల కోసం అత్యంత ఆసక్తిని కనబర్చాయి. కంపెనీల నుండి సవివరమైన ప్రాజెక్టుల నివేదికలు త్వరలో అందుతాయని మేము ఆశిస్తున్నాము.

2. **రైతు సాధికార సంస్థ** (Farmers Empowerment Corporation): ఈ సంస్థను కంపెనీల చట్టం క్రింద విజయవాడ ప్రధాన కార్యాలయంగా 2014, అక్టోబర్ 17వ తేదీన ఏర్పాటు చేశాం. ఇది ఉత్పాదకత పెంపుదల, రైతుల సంక్షేమం మొదలగు అంశాలతో, రైతుల సాధికారత కోసం ఉద్దేశించిన అన్ని కార్యక్రమాలు మరియు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల కోసం ఒకే సమగ్ర సంస్థాగత యంత్రాంగంగా ఉంటుంది.

3. **హరిత** (HARITA): మూడు శాఖలు (వ్యవసాయ, రెవెన్యూ, సాగునీరు) రూపొందించిన సమాచారాన్ని సమగ్రం చేయాలనే ఉద్దేశంతో స్థిరత్వం, కార్యసాధకతను కట్టుదిట్టం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'హరిత' (పరివర్తన ఎజెండా కోసం వ్యవసాయ, రెవెన్యూ, సాగునీరులకు సంబంధించి సమన్వయపరిచిన సమాచారం) పేరుతో ఒక పైలట్ ప్రాజెక్టును అమలు పరుస్తున్నది. అంతేగాక 2014-15 రబీ సీజన్‌లో వేరుశనగ పంటలో 100 వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్ (WSN) నోడ్‌లను వినియోగిస్తూ అనంతపురం జిల్లాలోని 5 గ్రామాలలో హరిత-ప్రియ (వ్యవసాయం కోసం ప్రెసిషన్ టెక్నాలజీ) పైలెట్ ప్రాజెక్టును సి-డాక్‌తో సంప్రదించి వ్యవసాయశాఖ అమలుపరుస్తున్నది. దీనిద్వారా చీడపీడల వ్యాప్తిని ముందుగా తెలుసుకొని రైతులకు సలహా ఇవ్వడానికి వీలుపడుతుంది.

4. **పొలం పిలుస్తోంది :** విస్తరణ సర్వీసుల పరిధిని పెంచి బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మరియు అనుబంధ రంగాల శాఖల అధికారులు మరియు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల ద్వారా ఒక వారంలో ప్రతి మంగళవారం, బుధవారం నిర్వహిస్తున్నాం. వ్యవసాయ సంబంధిత సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలను చూపడానికి మరియు అవగాహన తీసుకొనిరావడానికి రైతులకు సామర్థ్య పెంపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 2014-15 కాలంలో ''పొలం పిలుస్తోంది'' కార్యక్రమం క్రింద గ్రామాలలో 50,724 క్షేత్ర పర్యటనలు చేశాం. ప్రతీ నెల 1 మరియు 16 తారీఖులలో మార్కెట్ కమిటీలలో ATMA ఆధ్వర్యంలో సమావేశాలు జరిపి రైతుల సమస్యలు చర్చించి తదుపరి చర్యలు తీసుకోవడం జరిగింది.

5. **చంద్రన్న రైతు క్షేత్రాలు :** వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయి అధికారులు అంటే ఏఇఓల నుంచి ఏడీఏల ఆధ్వర్యంలో భిన్న పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను ప్రవేశపెట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రతీ విస్తరణ అధికారి 10 హెక్టార్ల విస్తీర్ణంలో ఉత్పాదకత పెంచుట, ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులను అమలు చేసి వాటిపై రైతులకు అవగాహన కల్పించడం, తద్వారా ఉత్పాదకతను పెంచడం ఈ పథకం యొక్క లక్ష్యం. 2014-15 కాలంలో 16,080 హెక్టార్ల విస్తీర్ణం వర్తింపు చేస్తూ 1608 ప్రదర్శనలను చేపట్టాం. ఈ సంఖ్యను 2015-16 కాలంలో మరింతగా పెంచుతాం.

ప్రస్తుత సంవత్సరకాలంలో 36 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణంలో 95.7% మేరకు పంటల విస్తీర్ణం నమోదైంది. 4.83 లక్షల హెక్టార్ల సాధారణ పత్తి విస్తీర్ణం కంటే ఎక్కువగా 8.15 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో నమోదైంది. మొక్కజొన్నలో 25% విస్తీర్ణం పెరిగింది. రబీకాలంలో ఇప్పటివరకు ఈ విస్తీర్ణం 89% మేరకు ఉంది. అదే సమయంలో శనగల విస్తీర్ణం 31% తగ్గింది. పెసల విస్తీర్ణం 34% పెరగగా, వరి మాగాణుల్లో పప్పుధాన్యాల విస్తీర్ణం 100% నమోదైంది.

కాలువ నీటిని సమర్థవంతంగా విడుదల చేయడం, విత్తనాలు, ఎరువులు వంటి ఉత్పాదకాల సరఫరాను సమర్థవంతంగా పర్యవేక్షించడం, ''పొలం పిలుస్తోంది'' మరియు ''చంద్రన్న రైతు క్షేత్రం'' వంటి సమర్థవంతమైన విస్తరణ కార్యక్రమాల వల్ల ఉత్పత్తి, ఉత్పాదకతలపై వర్షాభావం యొక్క ప్రతికూల ప్రభావాన్ని తగ్గించగలిగాం. **ప్రాథమిక అంచనాల ప్రకారం 2014, ఖరీఫ్ కాలంలో కొన్ని పంటలలో ఉత్పాదకత స్థాయిలు 2013-14 సంవత్సరంతో పోల్చినప్పుడు గణనీయంగా పెరిగాయి. అంటే 2013-14లో హెక్టారుకు వరి దిగుబడి 2554 కిలోల నుండి 2014-15లో 3073 కిలోలకు, మినుములు 682 నుండి 1089 కిలోలకు, పెసలు 512 నుండి 907 కిలోలకు పెరిగింది.**

6. **ఉత్పాదకత పెంపు మరియు సాగు ఖర్చు తగ్గింపు :** పంటల ఉత్పాదకతను పెంచుటకు మరియు సాగు ఖర్చును తగ్గించుటకు 2014-15లో ఈ క్రింది ప్రత్యేక చర్యలను చేపట్టాం.

- ఈ సంవత్సరం, వరిపంటలో నేరుగా విత్తడం, డ్రమ్‌సీడింగ్ పద్ధతి, మరియు యంత్రాలతో నాటుట వంటి పద్ధతుల్ని ప్రోత్సహించి, 3.50 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ పద్ధతుల్ని అమలు చేశాం. ఈ పద్ధతులవలన, సాగు ఖర్చు తగ్గడం, నీటి ఆదా అవడమేగాకుండా పంటకాలం కూడా తగ్గింది.

- కంది పంటను, ఇతర పంటలలో అంతరపంటగా ప్రోత్సహించాం. అదేవిధంగా 15,000 హెక్టార్లలో వరి మరియు ఇతర వాణిజ్య పంటల పొలం గట్ల మీద, కంది మొక్కల్ని నాటేవిధంగా చర్యలు చేపట్టాం.

- 50,000 హెక్టార్ల విస్తీర్ణంలో, వేసవి అపరాల సాగును లక్ష్యంగా పెట్టుకున్నాం.

- రబీ సీజన్‌లో 55,000 హెక్టార్ల విస్తీర్ణంలో, మాగాణుల్లో జీరో టిల్లేజ్ (Zero Tillage) పద్ధతిద్వారా మొక్కజొన్న పంటను ప్రోత్సహించాం.

- ప్రత్తిలో ఎక్కువ సాంద్రతతో మొక్కల్ని నాటటం మరియు యంత్రాలతో కోత కోయించడం, వంటి వాటిని మార్గదర్శకంగా చేపట్టాం.

- కుసుమలు (400 ఎకరాల్లో), ఆముదం వంటి నీటి ఎద్దడిని తట్టుకొనే పంటలను మరియు వేరుశనగలో కందిని అంతరపంటగా ప్రోత్సహించాం.

2015-16లో ఈ చర్యలను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (PPP) పద్ధతిలో కూడ మరింత ఎక్కువగా చేపడతాం.

7. **నీరు – చెట్టు కార్యక్రమం :** నీటి సంరక్షణ కొరకు వర్షాధార ప్రాంతాలలో అనావృష్టి నుండి రక్షించడంలో భాగంగా మరియు ఉత్పాదకతను పెంచడానికి రక్షిత సాగునీటిని సుమకూర్చడం కొరకు భూగర్భ జలాల స్థాయిలను మెరుగుపర్చడానికి నీరు-చెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం.

8. **విస్తరణ సేవలు :** రైతాంగానికి విస్తరణ సేవలను సమర్థవంతంగా అందించడానికి సకాలంలో రైతుల తక్షణ అవసరాలను పరిష్కరించడానికి, ఉత్పాదకత స్థాయిలను పెంచడానికి తీసుకొనే చర్యలపై రైతులకు అవగాహన కల్పించడానికి ప్రతీ 1000 హెక్టార్లకు ఒక్క మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (MPEO) చొప్పున వ్యవసాయ

మరియు అనుబంధ రంగాల్లో విద్యార్హత కలిగిన 6354 MPEOలను తీసుకోవడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

9. మా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ మరియు జన్యుమార్పిడి పంటల పర్యవేక్షణ (DNA Fingerprinting and Transgenic Crops Monitoring Laboratory) మరియు పురుగుమందుల అవశేషాల (Pesticide Residue Testing Laboratory) విశ్లేషణ కొరకు ప్రయోగశాలల ఏర్పాటుకు రూ.13.89 కోట్లు మంజూరు చేయటమైనది.

10. భారీస్థాయిలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించే వ్యవసాయ ఉత్పత్తులు రసాయన, పురుగుమందుల అవశేష రహితంగా ఉంటాయి. ఇప్పటికే 11,375 ఎకరాల్లో ఈ పథకం అమలులో ఉంది.

11. అనంతపురం మరియు మిగతా రాయలసీమ జిల్లాల్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయంగా గవార్‌గమ్ (గోరుచిక్కుడు) పంటను ప్రోత్సహించడం జరుగుతుంది. దీని ఉత్పత్తి, ప్రాసెసింగ్ కోసం అనంతపురం జిల్లాలో (దాదులూరు గ్రామం) రూ.8.00 కోట్ల వ్యయంతో ఒక ప్రాసెసింగ్ ప్లాంట్‌ను స్థాపించడానికి చర్యలు చేపట్టాం. తొలి విడతగా రూ.3.00 కోట్ల రూపాయలు మంజూరు చేశాం.

వ్యవసాయరంగానికి ఉచితంగా నాణ్యమైన మరియు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాను 7 గంటలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. (ట్రెజర్‌బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఈ ఖరీఫ్‌లో రూ.2219 కోట్ల విలువైన, 16.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 1.37 లక్షల మంది రైతుల దగ్గర నుండి, కనీస మద్దతు ధరకు పారదర్శకంగా కొనుగోలు చేసి RTGSల ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం.

'హుద్‌హుద్' తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పునరుద్ధరించడానికి అవసరమైన తక్షణ చర్యలు చేపట్టి, వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల బృందాలద్వారా తగిన సూచనలను రైతులకు అందించాం. మా ప్రభుత్వం వివిధ పంటల నష్టాన్ని తక్కువ వ్యవధిలోనే అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు రూ.140.37 కోట్లను Input Subsidy గా విడుదల చేసి ఈ మొత్తాన్ని 3.50 లక్షల రైతుల ఖాతాల్లో ఆన్‌లైన్ ద్వారా జమచేశాం. పంట నష్ట తీవ్రతను పరిశీలించిన మీదట Input Subsidy ని పెంచాం. దీనిని వరి, చెరకు, ప్రత్తి మరియు వేరుశనగ పంటలకు రూ.10000/- నుండి రూ.15000/-లకు, మొక్కజొన్న పంటకు రూ.8333/-ల

నుండి రూ.12500/-లకు, అపరాలు, ప్రొద్దుతిరుగుడు మరియు సోయాచిక్కుడు పంటలకు రూ.6250/- నుండి రూ.10000/- లకు ప్రతి హెక్టారుకు పెంచడంజరిగింది.

ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్‌లో కరువు పరిస్థితుల దృష్ట్యా 238 మండలాలను, 7 జిల్లాలైన అనంతపురం-63, కడప-48, కర్నూలు-20, ప్రకాశం-54, చిత్తూరు-42, నెల్లూరు-7 మరియు గుంటూరు-4లో కరువు మండలాలుగా ప్రకటించింది.

ఈ ఖరీఫ్ 2014లో కరువు ప్రకటించిన మండలాల్లో 50% పైబడి దెబ్బతిన్న వ్యవసాయ పంటలను, వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ బృందాలు సర్వే చేసి పంట నష్ట వివరాలను నమోదు చేశాం. కేంద్ర బృందం పర్యటన మరియు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించిన తరువాత, కరువు ప్రతిపాదనల మంజూరు ప్రక్రియ జరుగుతుంది.

**అధ్యక్షా!**

వివిధ పథకాలలో పేర్కొన్న నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాం.

2015-16 ఆర్థిక సంవత్సర కాలంలో మన వ్యవసాయ బడ్జెట్‌లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వ్యయానికి ప్రణాళిక క్రింద రూ.4513.45 కోట్లు, ప్రణాళికేతరం క్రింద రూ.9670.58 కోట్లను ప్రతిపాదించాం.(ట్రెజరీబెంచెస్ నుంచి హర్షాతిరేకాలు)

**భూసార పటిష్టత నిర్వహణ మరియు సాయిల్ హెల్త్ కార్డు:** జిపిఎస్ (Geographical Positioning System-GPS) ను వినియోగిస్తూ, రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో కమతాలన్నింటిలో దశలవారీగా భూసార నమూనాలను సేకరిస్తాం. 2015-16లో 3.0 లక్షల నమూనాలను సేకరించాలని ప్రణాళిక రూపొందించాం. ప్రతి గ్రామానికి భూసార పటిష్టత మ్యాప్‌లను రూపొందిస్తాం. ప్రతి గ్రామంలో ఉన్న సూక్ష్మపోషకాల (Micronutrients) లోపాలను సరిదిద్ది, ఉత్పాదకతను పెంచడానికి విస్తృతంగా రైతులకు సూక్ష్మపోషకాలను సరఫరా చేసేటట్లు చూడడానికి కృషి చేయడమయింది.

నాణ్యత నియంత్రణ, భూసార పరీక్ష, ప్రయోగశాలలను పటిష్టపరచడం కోసం రాష్ట్ర ప్రణాళికలో రూ.90.95 కోట్ల మొత్తాన్ని సమకూర్చాం.

ప్రభుత్వ ఆధీనంలోని ల్యాబ్స్‌తోపాటు, భూసార పరీక్ష నిమిత్తం మట్టి నమూనాల సేకరణ మరియు విశ్లేషణను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (PPP) విధానం ద్వారా కూడా చేపట్టడం జరుగుతుంది. ఈ ఫలితాలను రైతులకు నేరుగా తెలుగులో ఎస్.ఎం.ఎస్. (SMS)ల ద్వారా మరియు భూసార పరీక్షా కార్డు (Soil Health Card) అందజేస్తాం.

**పంటల రకాల అభివృద్ధి, విత్తన మార్పిడి:** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ANGRAU), ఇక్రిశాట్ (ICRISAT) నిపుణులతో విత్తన వైవిధ్య అంశాలను చర్చించాం. వివిధ పంటలలో వినియోగించిన విత్తనాల జిల్లావారీ విశ్లేషణను నిర్వహించి, వివిధ పంటలలో దోహదపడు ప్రత్యామ్నాయ విత్తనాలను గుర్తించాం. విత్తనాల నాణ్యత, ఆవశ్యక పరిమాణంలో సకాలంలో సరఫరా అయ్యేటట్లు చూసే వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఇక్రిశాట్, ఏ.పి.సీడ్స్, ఏ.పి.ఆయిల్‌ఫెడ్ ప్రమేయంతో సముచిత విత్తన జాబితా ప్రణాళికను రూపొందించాం. ఇందుకోసం రూ.80 కోట్లను ప్రణాళికేతర పద్దు క్రింద ప్రతిపాదించాం.

**క్షేత్రస్థాయిలో యాంత్రీకరణను పెంచడం:** రైతు బృందాలకు లేదా PPP విధానంలో ఉత్పత్తిదారులు, కంపెనీలు, శిక్షణ పొందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో గ్రామం లేదా మండలం స్థాయిలో కస్టమ్ హైరింగ్ సెంటర్ల (సి.హెచ్.సి.లు)ను ఏర్పాటు చేస్తున్నాం. CustomHiring Centrea (CHC) కు క్షేత్ర యంత్ర పరికరాలను సబ్సిడీ ప్రాతిపదికపై సరఫరా చేస్తాం.

క్షేత్రస్థాయిలో వివిధ ఉత్పత్తులను ఆరబెట్టే సౌకర్యాలు తగినంతగా లేని కారణంగా అధిక తేమవల్ల రైతులు వారి ఉత్పత్తులను తక్కువ రేటుకు విక్రయించవలసి వచ్చింది. రైతులు మెరుగైన ధరను పొందే వీలు కల్పించటానికి అధిక సబ్సిడీ రేటుతో మొబైల్ ధాన్యం డ్రైయర్లు, హార్వెస్టర్లను సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంది.

ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ పరికరాలపై ఇచ్చే సబ్సిడీని 50% నుండి 70% కు పెంచాం. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు) రాష్ట్ర ప్రణాళిక క్రింద రూ.141.63 కోట్లు ఇందుకోసం ప్రతిపాదించాం.

**శాటిలైట్ ఇమేజరీ** (Satellite Imagery): తాజా సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ పంటల విస్తరణ, పర్యవేక్షణను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి వుంది. ఉపగ్రహ ఛాయా చిత్రములతో నమూనాలను తయారు చేసి, పంట పరిస్థితులను టాబ్స్ ద్వారా ఆన్‌లైన్‌లో విశ్లేషించి రైతులకు యస్.యం.యస్. (SMS) ద్వారా సలహా ఇస్తాం. ఆ ప్రక్రియలో భాగంగా విస్తరణ అధికారులకు ట్యాబ్‌లు సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూసార స్థితి పర్యవేక్షణ, పంటల వర్తింపు, చీడలు, తెగుళ్ళ పర్యవేక్షణ, శాస్త్రవేత్తలకు ఫోటోలను ఆన్‌లైన్‌లో పంపటం, వ్యవసాయ సంబంధిత సమస్యలపై రైతులకు సరైన సలహాలివ్వడం కోసం ఈ ట్యాబ్‌లను ఉపయోగిస్తున్నాం. పంట కోత ప్రయోగాల పర్యవేక్షణ, రికార్డింగ్ కోసం కూడ ట్యాబ్‌లను వినియోగిస్తాం. ఇందుకోసం రూ.3.౦౦ కోట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రణాళిక క్రింద కేటాయించాం.

పైన పేర్కొన్న ఈ వ్యూహాలన్నీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి, సుస్థిర, వాతావరణ అనుకూల వ్యవసాయాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తాయి.

ఉత్పాదకతను పెంచుటకు, సేద్యపు ఖర్చును తగ్గించుటకు సమర్థవంతమైన విస్తరణ కార్యక్రమాలు అత్యవసరమని ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తున్నది. అందువలన పొలం పిలుస్తోంది, చంద్రన్న రైతు క్షేత్రం వంటి విజయవంతమైన కార్యక్రమాలను ఈ సంవత్సరంలో ఎక్కువస్థాయిలో చేస్తాం. ఇందుకోసం 2015-16లో రూ.10 కోట్లు రాష్ట్ర ప్రణాళిక క్రింద కేటాయించాం. విస్తరణ సేవల నిమిత్తం రాష్ట్ర ప్రణాళిక క్రింద వ్యవసాయానికి రూ.81.21 కోట్లు ప్రతిపాదించాం.

అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను కాపాడేందుకు సామూహిక స్ప్రింక్లర్ల పథకాన్ని ప్రవేశపెడతాం. దీనిలో అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య విధానాన్ని (PPP) అవలంభిస్తాం.

వర్షాధార ప్రాంతాలలోని అరుదైన జలవనరుల పరిరక్షణకు, వాటి సమర్థ వినియోగానికి గాను, Drought proofing కొరకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళిక క్రింద రూ.30 కోట్ల వ్యయంతో క్షేత్ర కుంటలు, చెక్‌డ్యాంలు, ఇతర భూసార, నీటి సంరక్షణ పథకాలు వంటి అంశాలను చేపట్టడంలో 'మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం' (MGNEGA) తో అనుసంధానం చేస్తుంది.

ప్రతీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువులు కేటాయింపును జారీ చేస్తోంది. కొన్నిసార్లు రసాయన ఎరువుల సరఫరాలో జరిగిన జాప్యం వల్ల గత కొన్ని సంవత్సరాలలో ఈ ఎరువుల కొరత ఏర్పడింది. సీజన్‌లో రసాయన ఎరువులు అవసరమైన పరిమాణం మేరకు సకాలంలో సరఫరా అయ్యేటట్లు చూడడానికి అవసర నిల్వల నిర్వహణ కోసం ఎపి మార్క్‌ఫెడ్‌కు రూ.60 కోట్లు రాష్ట్ర ప్రణాళిక క్రింద ప్రతిపాదించాం. (అధికారపక్ష సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు)

రాష్ట్రంలో రైతాంగానికి సమగ్ర సస్యరక్షణ గూర్చి అవగాహన నిమిత్తం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించుటకు రూ.1.46 కోట్లను రాష్ట్ర ప్రణాళిక క్రింద ప్రతిపాదించాం.

లక్ష రూపాయల లోపు పంటరుణాలు తీసుకున్న రైతులకు పూర్తి వడ్డీ రాయితీ, లక్ష నుండి మూడు లక్షల రూపాయల లోపు రుణాలు తీసుకున్న రైతులకు పావలా వడ్డీ పథకం కొనసాగిస్తున్నాం. రూ.172 కోట్లు వడ్డీ లేని రుణాల నిమిత్తం ప్రణాళికేతర పద్దు క్రింద మరియు రూ.10 కోట్లు పావలా వడ్డీ నిమిత్తం రాష్ట్ర ప్రణాళిక క్రింద ప్రతిపాదించాం. ఈ రాయితీ సకాలంలో రుణం చెల్లించిన రైతులకు వర్తిస్తుంది.

వ్యవసాయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం 20 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం.

**అధ్యక్షా!**

కేంద్ర ప్రభుత్వ పథకాలైన **రాష్ట్రీయ కృషి వికాస్ యోజన** (RKVY), జాతీయ ఆహార భద్రత మిషన్ (NFSM), నూనెగింజలు & ఆయిల్‌పామ్ జాతీయ మిషన్ (NMOOP-National Mission on Oilseeds and Oilpalm), వ్యవసాయ విస్తరణ మరియు సాంకేతిక విజ్ఞాన జాతీయ మిషన్ (NMAET-National Mission on Agricultural Extension and Technology), వ్యవసాయ విజ్ఞాన నిర్వహణ ఏజెన్సీ (ATMA-Agricultural Technology Management Agency) మరియు సుస్థిరమైన వ్యవసాయంపై జాతీయ మిషన్ (NMSA-National Mission on Sustainable Agriculture) ల ద్వారా వివిధ పంటల్లో ఉత్పాదకత, ఉత్పత్తి పెంచుట, సాగు ఖర్చు తగ్గించుట మరియు సమగ్ర నీటి యాజమాన్యం పాటించటంద్వారా రైతులకు అధిక ఆదాయాన్ని సమకూర్చటానికి ఈ సంవత్సరం రూ.513.21 కోట్లు ప్రతిపాదించాం.

## ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

### పరిశోధనా కార్యక్రమాలు:

పంటరకాల అభివృద్ధి కార్యక్రమంలో ఇప్పటివరకూ వివిధ పంటలలో 394 రకాలు మరియు హైబ్రిడ్స్‌ను అభివృద్ధి చేసి విడుదల చేశాం. ప్రస్తుతం వరి, వేరుశనగ, శనగ, మినుము మరియు ఇతర చిరుధాన్యాల పంటలలో అధిక దిగుబడులతోపాటు చీడపీడలను తట్టుకొనే సామర్థ్యంగల సుమారు 12 రకాల నూతన వంగడాలు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో విడుదలకు సిద్ధంగా ఉన్నవి.

మంచి నాణ్యతగల విత్తనాలను రైతులకు అందించే ఉద్దేశ్యంతో 2014-15వ సంవత్సరంలో 10 వేల క్వింటాళ్ళ బ్రీడరు విత్తనాలను, 15 వేల క్వింటాళ్ళ ఫౌండేషన్ (మూల) విత్తనాలను ఉత్పత్తి చేసి విత్తన సంస్థలకు మరియు స్వచ్ఛంద సంస్థల ద్వారా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో పంపిణీ చేశాం.

పర్యావరణహిత చీడపీడల యాజమాన్య పద్ధతులను చెరకు మరియు వరి పంటలలో పెంపొందించడానికి 50 మిలియన్ ట్రైకోగ్రామా పరాన్నజీవులను ఉత్పత్తి చేసి రైతులకు అందచేశాం.

సేంద్రియ వ్యవసాయానికి ఆలంబనగా 262.1 టన్నుల జీవన ఎరువులను వివిధ రకాల సూక్ష్మజీవుల నుండి అభివృద్ధి చేసి ద్రవ మరియు ఘనరూప జీవన ఎరువులను రైతాంగానికి అందించాం. పెరుగుతున్న జీవన ఎరువుల డిమాండ్‌ను తీర్చడానికి 1000 టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో 5 కొత్త జీవన ఎరువుల ఉత్పత్తి యూనిట్లను నెలకొల్పాం.

రైతుల సౌలభ్యం కొరకు యూనివర్శిటీ స్వల్పకాలిక వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలను అందిస్తున్నది.

**విస్తరణ కార్యక్రమాలు:**

* వివిధ విస్తరణ కార్యక్రమాల ద్వారా రైతాంగాన్ని చైతన్యపరచి సాగుఖర్చును తగ్గించుకొని నాణ్యమైన ఉత్పత్తిని పండించుకోవడానికి కృషి చేస్తున్నది.

**విద్యా కార్యక్రమాలు:**

* విశ్వవిద్యాలయం క్రింద వివిధ జిల్లాలలో 5 వ్యవసాయ కళాశాలల్లో 794 మంది, రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 135 మంది, రెండు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలల్లో 104 మంది మరియు ఒక గృహ విజ్ఞాన కళాశాలలో 40 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించాం.

* అంతేకాకుండా 10వ తరగతి పాసైన విద్యార్థులకు వ్యవసాయ, వ్యవసాయ ఇంజనీరింగ్, విత్తన శాస్త్రములలో 2 సంవత్సరముల డిప్లొమా కోర్సుల కొరకు 14 వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు, 2 వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలు, ఒక విత్తన శాస్త్ర పాలిటెక్నిక్ కళాశాల ఉన్నాయి. వీటిలో సాలీనా 925 మంది విద్యార్థులకు ప్రవేశం కలదు. ఇవి కాక రాష్ట్రంలో 22 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో సాలీనా 660 మందికి ప్రవేశం కలదు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తుంది. నూతన వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన కొరకు పూర్తిస్థాయి వివరణాత్మక నివేదికను కేంద్రప్రభుత్వానికి ఇందివరకే అందజేశాం. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.367.73 కోట్లను కేటాయించాం.

**ఉద్యానశాఖ**

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం 17.57 లక్షల హెక్టార్లు మరియు ఉత్పత్తి 188.08 లక్షల మెట్రిక్ టన్నులు. జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఆయిల్‌పామ్, టమోటా మరియు పసుపు ఉత్పత్తిలో మొదటి స్థానంలోనూ, మామిడి, జీడిమామిడి ఉత్పత్తిలో రెండవ స్థానంలోనూ, పూల ఉత్పత్తిలో మూడవ స్థానంలోనూ మరియు అరటి ఉత్పత్తిలో నాల్గవ స్థానంలోనూ ఉన్నది. ఈ రంగం పంటల ఉత్పత్తిని పెంచటంతోపాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీవైపు పయనిస్తుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఉద్యానవనపంటల వాటా 5.16%.

**ప్రాథమిక రంగ మిషన్ ద్వారా ఉద్యాన శాఖ ప్రగతికి అనుసరిస్తున్న వ్యూహాలు:**

**1.** కూరగాయల సాగులో అధిక ఉత్పత్తి మరియు నాణ్యత పెంచడం.

**2.** పండించిన కూరగాయలను నేరుగా రైతులు విక్రయించుటకు రైతు సంఘాలకు వాహనాలు అందచేయుట.

**3.** ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంచడం.

**4.** ఉద్యాన పంటలను ఎక్కువ విస్తీర్ణంలో ప్రోత్సహించడం మరియు నూతన వంగడాలను పరిచయం చేయడం.

**5.** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంను (MGNEGA) ఉద్యాన శాఖ పథకములో అనుసంధానము చేయడం ద్వారా శ్రామికులకు ఉపాధి కల్పించడం.

6. ఉద్యాన పంటలలో కోత అనంతర కార్యక్రమాల ద్వారా ఫలసాయ నష్టాన్ని తగ్గించడం మరియు ఎగుమతులను ప్రోత్సహించడానికి గాను ప్యాకింగ్ సదుపాయాలు కల్పించుట, శీతల గిడ్డంగులు మరియు రైపనింగ్ చాంబర్స్‌ను ప్రోత్సహించడం.

7. ఉద్యాన పంటలను విక్రయించుటకు మరియు రైతులకు గిట్టుబాటు ధర కల్పించుటకు రైతు బజారులు, కూరగాయల మార్కెట్లు మరియు శీతల వాహనాలను ప్రోత్సహించడం.

8. అధిక ఉత్పత్తికి బిందు మరియు తుంపర సేద్యం, గ్రీన్‌హౌస్‌లు మరియు ఇతర సాంకేతిక వసతులు కల్పించుట.

కరువు నివారణ చర్యలలో భాగంగా రానున్న 5 సంవత్సరాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా కమ్యూనిటీ/మొబైల్ స్ప్రింక్లర్ల యూనిట్లను రైతులకు అందజేస్తాం. దీనిలో భాగంగా అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లాలోని 24 మండలాల్లో గల మెట్ట ప్రాంతాలలో పండించే పంటలకు సూక్ష్మసేద్యం ద్వారా సున్నిత దశలో నీరు అందించుటకు ప్రతిపాదనలు చేశాం.

రాష్ట్ర ప్రణాళిక పథకం ద్వారా ముఖ్యంగా రక్షిత సేద్యం, సమగ్ర కోత అనంతర యాజమాన్యం, కూరగాయ పంటలు పండించే రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి తద్వారా వారు పండించే కూరగాయలను దగ్గరలోని రైతుబజార్లలో విక్రయించడం, ఉద్యాన యాంత్రీకరణ, మెకనైజ్డ్ ట్రెల్లీస్, నాణ్యతా పరీక్షా కేంద్రాలు, పుట్టగొడుగుల ఉత్పత్తి మరియు శిక్షణా కేంద్రాలు మొదలకు నూతన కార్యక్రమాలను ప్రోత్సహించుటకుగాను రూ.210 కోట్లతో ఆర్థిక ప్రణాళికను తయారు చేశాం.

అదేవిధంగా **'సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్'** ద్వారా ఉద్యాన పంటల సమగ్ర అభివృద్ధికి రూ.100 కోట్లతో ప్రణాళికలు రూపొందించాం. ఈ కార్యాచరణ పథకంలో కోత

అనంతర యాజమాన్యం, గ్రీన్‌హౌస్‌లలో పంటలసాగు, నీటి కుంటల ద్వారా వర్షపునీటి సంరక్షణ, యాంత్రీకరణ మరియు తదితర అంశములు ప్రణాళికలో పొందుపరిచాం.

రాష్ట్ర ప్రభుత్వం ఆన్ ఫామ్ వాటర్ మేనేజ్‌మెంట్ పథకం ద్వారా బిందు మరియు తుంపర్ల సేద్యం అమలు పరచుటకుగాను 2015-16లో రూ.144.07 కోట్లు ప్రతిపాదించాం.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా కూరగాయల ఉత్పత్తి, నాణ్యత పెంచుటకు కూరగాయల పందిర్లు, ట్రెల్లీస్, సంకర జాతి కూరగాయల విత్తనాలు, ప్లాస్టిక్ క్రేట్స్ రైతులకు రాయితీపై అందజేయటము మరియు పండ్ల తోటల విస్తరణ, జిల్లా కేంద్రాలు మరియు చిన్న నగరాల దగ్గర ఉన్న రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేయుటకు రూ.58.25 కోట్లు ప్రతిపాదించాం.

నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్‌సీడ్ మరియు ఆయిల్‌పామ్ మినీ మిషన్-II పథకం ద్వారా పామాయిల్ తోటల సాగు ప్రోత్సహించుటకు గాను రూ.28.90 కోట్లతో ప్రణాళిక తయారుచేశాం.

### పట్టు పరిశ్రమశాఖ

పట్టుపరిశ్రమ శాఖ ఐటి రంగంతో సమానముగా ఉద్యోగ అవకాశాలు వ్యవసాయ రంగంలో కల్పించుటలో సమానమైన సామర్థ్యము గల పరిశ్రమగా పేర్కొనవచ్చును. ఈ పరిశ్రమ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుట ద్వారా సాలీనా మంచి ఆదాయం సమకూరుస్తుంది. మన రాష్ట్రం పట్టు ఉత్పత్తిలో దేశంలో రెండవ స్థానంలో ఉన్నది.

పట్టుపరిశ్రమలోని ఎక్కువ శాతం పనులలో మహిళలకు ప్రాధాన్యత్య కల్పిస్తుంది. ప్రధాన వాణిజ్య పంటల తరువాత పట్టు పరిశ్రమ రాష్ట్రంలో రైతాంగానికి ప్రధాన ఆదాయ మార్గము. పట్టు పురుగుల పెంపకం, పట్టు దారం తీయుట వంటి ముఖ్యమైన పనులలో 60 శాతం కన్నా ఎక్కువగా మహిళల పాత్ర ఉండుట ఈ పరిశ్రమ యొక్క ప్రత్యేకత.

దేశంలోని చేనేత రంగానికి కావలసిన ముడి పట్టును మన రాష్ట్రం నుండే సరఫరా చేయుటకు కావలసిన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినది. అంతేగాక మన రాష్ట్రం నుండి పట్టు, జౌళి ఉత్పత్తులు ఎగుమతి చేయుటకు ప్రణాళికలను కూడా సిద్ధం చేశాం.

పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించుటకు, క్రింద తెల్పిన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

ఎ) మల్బరీ తోటల పెంపకం మరియు పట్టు పురుగుల పెంపక పనులను వేరుచేసి మల్బరీ విస్తీర్ణం పెంచుట ద్వారా గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుట.

బి) నీటి సదుపాయం గల ప్రాంతాలలో మల్బరీ సాగును అధికంగా చేపట్టుట.

సి) మంచి దిగుబడికి, నాణ్యమైన పట్టుగూళ్ళ ఉత్పత్తికి చాకీ పురుగుల పెంపకంను ప్రోత్సహించుట.

డి) నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించుటకు పట్టు రైతులకు శిక్షణ మరియు ప్రచార కార్యక్రమం.

ఇ) మల్బరీ తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, పట్టు దారము తీయుట, పట్టుదారము పురి తీయుట మరియు పట్టు చేనేత కార్యక్రమాలలో క్లస్టరు విధానం అవలంబించుట.

ఎఫ్) ఈ-గవర్నెన్స్ ద్వారా జిల్లా కార్యాలయాల అనుసంధానం మరియు పారదర్శకమైన బాధ్యతాయుతమైన పట్టు రైతు సంక్షేమ పరిపాలన అందజేయుట, లబ్దిదారులకు నేరుగా బ్యాంకు అకౌంట్లలో సబ్సిడీ మొత్తాలను జమచేయుట.

జి) బైవోల్టైన్ మరియు దసలి పట్టు రంగంలో అధిక నాణ్యత మరియు దిగుబడి పెంపొందించుట, అనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో "Leaf-to-Cloth" అనగా మల్బరీ తోటల పెంపకం నుండి పట్టు వస్త్రము తయారు చేయుట వరకు గల అన్ని కార్యక్రమములు ఒకే ప్రాంతంలో చేపట్టుట.

హెచ్) బిందుసేద్యము కొరకు ఉద్యానవన శాఖతో, మల్బరీ తోటల పెంపకము కొరకు ఉపాధి హామీ పథకంతో మరియు మౌలిక వసతుల కల్పన మరియు లబ్దిదారుల సాధికారత కొరకు రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన వంటి కార్యక్రమాలతో అనుసంధానం చేయుట.

2015-16 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళికలో అంతర్జాతీయ బైవోల్టిన్ ముడిపట్టు ఉత్పత్తికి రూ.93.61 కోట్లు ప్రతిపాదించాం.

**డా. వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయము**

ప్రస్తుతం దీని పరిధిలో 2 ఉద్యాన కళాశాలలు, 4 ఉద్యాన పాలిటెక్నిక్‌లు, 16 పరిశోధనా స్థానాలు మరియు 2 కృషి విజ్ఞాన కేంద్రాలు పనిచేయుచున్నవి.

ఈ విశ్వవిద్యాలయం ఆబర్న్ (Aburn) విశ్వవిద్యాలయము, అమెరికా మరియు ప్రతిష్టా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లతో అంతర్జాతీయ శాస్త్ర సహకార ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటివరకు

1771 మంది విద్యార్థులకు (బియస్‌సి(ఆనర్స్) హార్టికల్చర్, ఎమ్మెస్సీ, పిహెచ్‌డి మరియు హార్టికల్చర్ డిప్లొమా) సర్టిఫికెట్స్ జారీ చేశాం. హుద్‌హుద్ తుపాన్ వల్ల నష్టం వాటిల్లిన ఉద్యాన పంటల పునరుద్ధరణకై శాస్త్రవేత్తలు సలహాలు మరియు ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు కూడ విశాఖపట్నంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం రూపొందించిన కొబ్బరి (వశిష్టగంగా), మిర్చి (ఎల్‌సిఎ-620), మెంతులు (ఎల్‌ఎఫ్‌సి-103)లో కొత్త వంగడాలను జాతీయ రకాలుగా విడుదల చేయుటకు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) ఆమోదించింది. మేలైన మామిడి, జీడిమామిడి, కొబ్బరి, బత్తాయి, నిమ్మ, టిష్యూకల్చర్, అరటి మొక్కలు రైతులకు సరఫరా చేశాం. ఉద్యాన పరిశోధన స్థానం, అనంతపురం వారు రూపొందించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు దానిమ్మపంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను స్థిరీకరించడంలో కీలకపాత్ర వహించాయి. రైతుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీవన ఎరువులు మరియు జీవ నియంత్రకాల ఉత్పత్తిని ప్రారంభించాం.

వివిధ ఉద్యాన పంటలలో పెట్టుబడులు తగ్గించి, ఉత్పత్తులు పెంచేందుకు తగు సమగ్ర యాజమాన్య పద్ధతులు రూపొందించడమే కాకుండా, ఈ అంశాలపై రైతులకు తగు శిక్షణా కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాం. వివిధ వంగడాలు మరియు సాంకేతిక పద్ధతులను ఉటంకిస్తూ కూరగాయల క్షేత్ర ప్రదర్శన మరియు మిరప పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొమ్మిది గ్రామాలను దత్తత తీసుకుని, శిక్షణ కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పరిశోధన మరియు ప్రదర్శనలతో రైతులకు సాంకేతిక సలహాలు ఇచ్చాం. ఈ విశ్వవిద్యాలయ కార్యక్రమాల కోసం 2015-16లో రూ.53.01 కోట్లను కేటాయించాం.

## పశుసంవర్ధకశాఖ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 36.68% అనగా 46.45 లక్షల కుటుంబాలు పశు పోషణ సంబంధమైన వృత్తులలో వున్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) లో 33,600 కోట్ల రూపాయలు (6.74%) పశుగణ రంగం నుంచి లభిస్తుంది. ప్రాథమికరంగం మిషన్ ద్వారా, 2018-19 నాటికి రాష్ట్ర స్థూల వార్షిక ఉత్పత్తిలో 60,000 కోట్ల రూపాయలు (వార్షిక వృద్ధి రేటు 10-12%) సాధించేందుకు ప్రాథమిక రంగ మిషన్ కార్యక్రమాల అమలులో సాధ్యమని అంచనా వేస్తున్నాం.

2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను పశుగణ రంగ అభివృద్ధి కొరకు 672.73 కోట్ల రూపాయలు కేటాయించాం. (రూ.489.73 కోట్లు ప్రణాళికేతర పనులకు, రూ.183 కోట్లు ప్రణాళిక పనులకు) గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి (RIDF) తో పశువైద్యశాలలను ఆధునీకరించుటకు రూ.50 కోట్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కొరకు రూ.9.74 కోట్లు

మరియు షెడ్యూల్ తెగల అభివృద్ధి కొరకు రూ.2.6 కోట్లు మరియు రూ.15 కోట్లు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల అమలుకు కేటాయించాం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఈ బడ్జెట్‌లో రూ.5 కోట్లతో "పశు వసతి గృహాల"ను ఏర్పాటు చేయుటకు (అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు) అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పశువులలో ఉత్పాదక శక్తిని పెంపొందించుటకు కృషి చేస్తాం.

సహకార రంగంలో ఇప్పటికీ ఉన్న పాలశీతలీకరణ కేంద్రాలను బలోపేతం చేయుటకు ప్రతిపాదించడమైనది.

హుద్‌హుద్ తుపాన్‌తో పశునష్టానికి గురైన 3905 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించుటకుగాను రూ.41 కోట్లను పంపిణీచేశాం. రైతులకిచ్చే నష్టపరిహారాన్ని పాడిపశువు ఒక్కంటికీ రూ.16,400/- నుండి రూ.20,000/-కు, బ్రాయిలర్ ఒక్కంటికి రూ.75/-కు, లేయర్ ఒక్కంటికి రూ.1250/- నుండి రూ.10,000/- లకు నష్టపరిహారాన్ని భారీ ఎత్తున పెంచి రైతులకు పంపిణీ చేశాం. (అధికారపక్ష సభ్యుల కరతాళధ్వనులు)

కరువు పీడిత ప్రాంతాలలో అర్హులైన పశుపోషకులకు వరిగడ్డిని, దాణాను సరఫరా చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది.

## మత్స్యశాఖ

రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో మత్స్య పరిశ్రమను వృద్ధి కారకముగా గుర్తించాం. మత్స్య పరిశ్రమ రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర వహించుటయే కాక రాష్ట్ర స్థూల ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతున్నది. ఈ రంగం, ఉపాధి కల్పనలో, పోషకాహారం అందించడంలోను మరియు విదేశీ మారక ద్రవ్యము ఆర్జించుటలో ప్రముఖ పాత్ర వహించుచున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 974 కిలోమీటర్ల తీరప్రాంతమును కలిగి దేశ మత్స్య పరిశ్రమలో ప్రధాన భూమికను పోషించుచున్నది. చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి, వాటి విలువలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నది. 2014-15 సంవత్సరంలో రొయ్యలు మరియు చేపల, మత్స్య ఉత్పత్తి 18.68 లక్షల టన్నులుగా ఉండవచ్చునని అంచనా వేశాం. (ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు) జనవరి 2015 నాటికి మత్స్య ఉత్పత్తి 14.76 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగినది. వీటి విలువ రూ.19,647 కోట్లు.

రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెంచుటకు మరియు మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకములు ప్రవేశపెట్టింది. 2014-15 సంవత్సరంలో (ఏప్రిల్ నుండి జనవరి వరకు)

దేశం యొక్క మొత్తం సముద్ర ఉత్పత్తుల ఎగుమతి విలువ 26,000 కోట్ల రూపాయలు కాగా, ఇదే దేశం నుండి ఎగుమతి అయిన మొత్తం సముద్ర ఉత్పత్తిలో 50 శాతం. (హర్షధ్వానాలు)

సముద్ర చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు సహాయ పథకం క్రింద ప్రతీ మత్స్యకారుల కుటుంబానికి ఉచితంగా 31 కేజీల చొప్పున 1957.31 టన్నులు బియ్యం సరఫరా చేస్తున్నది. ఈ పథకానికి 2014-15 సంవత్సరంలో రూ.357.21 లక్షలు ప్రభుత్వము ఖర్చు చేయడం వల్ల 63,139 కుటుంబాలు లబ్దిపొందియున్నారు.

ప్రభుత్వం 2014-15 సంవత్సరంలో షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక క్రింద, షెడ్యూల్డ్ తెగల మత్స్యకారుల సంక్షేమము కొరకు రూ.107.67 లక్షలు ఖర్చు చేశాం. షెడ్యూల్డ్ కులాల మత్స్యకారుల సంక్షేమము కొరకు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక క్రింద రూ.222.09 లక్షలు ఖర్చు చేశాం.

హుద్‌హుద్ తుపాన్‌వల్ల దెబ్బ తిన్న చెరువులకు, పడవలు, వలలు కోల్పోయిన మత్స్యకారులకు/నష్టపోయిన మత్స్య రైతులకు నష్టపరిహారంగా 17 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015-16లో ప్రణాళిక వ్యయం క్రింద రూ.187.18 కోట్లు కేటాయించాం. ఇది క్రితం సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌కన్నా 272 శాతం ఎక్కువగా రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిసారిగా ఉన్నది. 2015-16 సంవత్సరానికి 21.62 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొన్నది. దీని విలువ రూ.32,058 కోట్లు, ప్రణాళికేతర వ్యయము, సిబ్బంది జీతాల కోసం రూ.36.50 కోట్లు కేటాయించాం.

విజయవాడ నగరాన్ని ప్రపంచ ఆక్వా కల్చర్ రాజధానిగా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రాసెసింగ్ సామర్థ్యం, విలువ చేర్పు, అత్యధిక సముద్ర ఆహార ఎగుమతుల విషయంలో రాష్ట్రాన్ని మొదటిస్థానంలో వుంచాలనేది ప్రభుత్వ ధ్యేయం.

## శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము

పశుగణ మరియు అనుబంధ రంగాలలో తగిన మానవ వనరులను ఉత్పత్తి చేసి, తక్కువ ఖర్చుగల ప్రత్యేక పరిస్థితుల కొరకు అవసరమైన సాంకేతిక విజ్ఞానాన్ని కనుగొనటం ద్వారా ఈ రంగాలలో నిలదొక్కుకోగల అభివృద్ధి సాధించటంలో తన తోడ్పాటును అందించటం శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ముఖ్య ఉద్దేశ్యం.

2014-15 సంవత్సరంలో మొత్తంగా 783 మంది విద్యార్థులను ఎం.వి.ఎస్.సి., బి.వి.ఎస్.సి., బి.ఎఫ్.ఎస్.సి., ఎమ్.ఎఫ్.ఎస్.సి., బిటెక్ (డైరీ టెక్నాలజీ) డిప్లమా మొదలగు కోర్సులలో చేర్చుకోవడం జరిగినది. విశ్వవిద్యాలయ వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు

2480 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసించారు. ఇందులో 1,067 మంది విద్యార్థినిలు కలరు. 616 మంది విద్యార్థినీ విద్యార్థులు పట్టభద్రులుగా మరియు పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులను పూర్తిచేశారు.

విశ్వవిద్యాలయ ముఖ్యోద్దేశాల సాధన కొరకు 2015-16లో రూ.124.48 కోట్లు ప్రతిపాదించాం.

## ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఆన్ లైవ్‌స్టాక్ (APCARL) ప్రణాళిక:

ఈ సంస్థ పశు టీకాల ఉత్పత్తి, రోగనిర్ధారణ, ఘనీకృత వీర్య ఉత్పత్తి, పిండమార్పిడి, పశుగ్రాస బ్యాంకులు, రైతు శిక్షణ మొదలగు వాటిని చేపడుతుంది. ఇంతేగాక శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయముతో సమన్వయంగా పశువులపై ప్రయోగాలు చేపడుతూ స్వయంగా పశుగణ రంగానికి సంబంధించి అవసరమైన ప్రయోగాలు చేపట్టినది. పై ప్రయోగాల నిర్వహణ కొరకు 2015-16లో రూ.15.18 కోట్లు ప్రతిపాదించాం.

## మార్కెటింగ్ శాఖ

రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మరియు విక్రయాల క్రమబద్ధీకరణ మరియు రైతులు వారి ఉత్పత్తులను లాభదాయకంగా ఉండే ధరకు విక్రయించునట్లుగా చేయటమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

మన రాష్ట్రంలో 190 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో 19 పండ్ల మార్కెట్‌లు, 22 కూరగాయల మార్కెట్లు మరియు 17 ప్రత్తి మార్కెట్లు ఉన్నాయి.

ఈ శాఖ నుండి 80 రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన కూరగాయలు నేరుగా వినియోగదారులకు దళారీలు లేకుండా సరసమైన ధరలకు అందజేస్తున్నాం. 5 సంచార రైతుబజార్ల ద్వారా కూడా కూరగాయలను వినియోగదారుల ఇంటి ముంగిట అందజేస్తున్నాం.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల నందు 1014 గోదాములు కలవు. రైతులు తమ సరుకును నిల్వ వుంచి రుణము పొందుటకై రాష్ట్రంలోని 160 మార్కెట్ కమిటీల క్రింద వున్న 210 గోదాములను మొదటి విడతగా గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ (WDRA) క్రింద గుర్తించాం. ఈ శాఖద్వారా గోదాముల నిర్మాణము కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రూ.56 కోట్లను కేటాయించింది.

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు వసతులు కల్పించుట, ఈ శాఖ యొక్క మరొక ఆశయం.

ఈ శాఖను ఆధునీకరించే దిశలో భాగంగా 'ఈ' టెండరింగ్ / 'ఈ' ఆక్షన్, సరుకుల ఎగుమతికి 'ఈ' పర్మిట్లు మరియు కంప్యూటర్ ద్వారా తక్ పట్టీలు జారీ చేయుటకు ప్రతిపాదించాం. వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆదోని నందు 'ఈ' టెండరింగ్ సౌకర్యము కల్పించాం. ఈ సౌకర్యము వలన రైతులకు పారదర్శకత, గిట్టుబాటు ధర కలుగును.

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా 37 కొనుగోలు కేంద్రములు మార్కెట్ యార్డులనందు పనిచేస్తున్నాయి. వాటిద్వారా 82.98 లక్షల క్వింటాళ్ళ పత్తిని 05.03.2015 నాటికి సేకరించాం.

ఈ శాఖ, రైతులు తెచ్చి వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములలో నిలువ వుంచిన సరుకుపై 75 % రుణము గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు 180 రోజుల వరకు వడ్డీ లేకుండా, 180 రోజుల నుండి 270 రోజుల వరకు 12 %వడ్డీతో చెల్లించు సౌకర్యం **'రైతు బంధు పథకము'** ద్వారా అమలు చేయుచున్నది. 2014-15 సంవత్సరంలో ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 2423 మంది రైతులు రూ.17.83 కోట్లు రుణం ద్వారా లబ్ది పొందియున్నారు.

**సహకారశాఖ**

సహకార శాఖ, ప్రాథమిక వ్యవసాయ సంఘాల సామర్థ్యాన్ని పెంపొందించటానికి సహకార పరపతి వ్యవస్థలో కొన్ని సంస్కరణ చర్యలను మరియు నూతన విధాన యత్నాలను ప్రవేశపెట్టింది. వాటిలో ముఖ్యమైనవి సహకార శాఖ యొక్క కంప్యూటరీకరణ, రైతుల రుణాలు పొందుటకు అనుగుణంగా ప్రాథమిక సహకార సంఘముల గోడౌన్లను ప్రాథమిక సహకార సంఘాల స్థాయిలో రైతులకు అవసరమగు విత్తనాల పంపిణీ, ఎరువుల పంపిణీ మరియు ఇతర వ్యవసాయ సాధనములు అందించుట కొరకు చర్యలు తీసుకొంటున్నాము.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 26,830 సంఘాలు సహకార సంఘముల చట్టము, 1964 క్రింద నమోదు కాబడ్డాయి. 40,439 సంఘాలు ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకార సంఘాల చట్టం, 1995 క్రింద నమోదు కాబడ్డాయి. 2,037 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో 16.52 లక్షల మంది సభ్యత్వం కలిగివున్నారు.

2015-16 సంవత్సరంలో రూ.7.88 కోట్లు ఐసిడిపి (ICDP) పథకాన్ని ప్రకాశం జిల్లాలో అమలు చేయుటకు కేటాయించాం.

**మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం** (MGNEGA) :

వ్యవసాయ ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో ఈ చట్టం బలహీనవర్గాలకు జీవనోపాధిని కల్పిస్తూ వ్యవసాయ క్షేత్రాల్లో పనులు చేపట్టేలాగ చేస్తుంది. ఈ క్రమంలో బంజరు భూములు

అభివృద్ధి, ఉద్యానవన పంటలు, తోటల పెంపకం, పొలం గట్లమీద చెట్ల పెంపకం, పశుగ్రాసాల పెంపకం వంటి వాటిని చేపట్టాం.

భూగర్భ జలమట్టాన్ని పెంచేలా నీటి సంరక్షణ పనులు మరియు నేలలోని తేమను సంరక్షించే పనులను చేపట్టాం. అంతేగాక చిన్న నీటి చెరువుల, ఫీడర్ కాలువల మరియు పొలాలకు నీటి సరఫరా చేయు చిన్న నీటి కాలువల మరమ్మత్తులను వాటి పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం మేరకు చేపట్టాం.

ఒక జిల్లాలో చేపట్టే కనీసం 60 శాతం పనులను వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు నేరుగా ఉత్పాదకతను పెంచే నిమిత్తం భారత ప్రభుత్వం ఇప్పుడు ఈ చట్టంలోని షెడ్యూల్-1 లోని సంబంధిత అంశాలను సవరణ చేసింది.

వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఈ చట్టం క్రింద 2015-16లో రూ.2717.61 కోట్లు ఖర్చు చేయుటకు సవివరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశాం.

## వ్యవసాయానికి విద్యుత్ సరఫరా

వ్యవసాయరంగానికి ఉచితంగా నాణ్యమైన మరియు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాను 7 గంటలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఫిబ్రవరి 2015 నాటికి 14.6 లక్షల వ్యవసాయ సర్వీసులు ఉన్నాయి. (అధికారపక్ష సభ్యులు ఆనందంతో బల్లలు చరిచారు)

ఆంధ్రప్రదేశ్‌లోని 7 జిల్లాలలోగల 46,727 వ్యవసాయ సర్వీసులకు వర్తింపచేయడానికి ప్రభుత్వం రూ.294.75 కోట్ల మొత్తం వ్యయంతో హై ఓల్టేజ్ పంపిణీ విధాన (HVDS) పథకాన్ని చేపట్టింది. పై ప్రయోజనం కోసం జెఐసిఎ రూ.251.58 కోట్ల మేరకు రుణసహాయాన్ని మంజూరు చేసింది. ఈనాటికి 13,872 వ్యవసాయ సర్వీసులకు వర్తింపచేస్తూ ఇప్పటివరకు రూ.69.65 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాం.

రాష్ట్రంలో 2015-16లో 10,000 సౌర విద్యుత్ వ్యవసాయ పంపు సెట్లను సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని నెడ్‌క్యాప్ మరియు ఏపి డిస్కంలు ఉమ్మడిగా అమలు చేస్తున్నాయి. ఇది వ్యవసాయానికి పగలు సమయంలో విద్యుత్ సరఫరాను పొందడానికి రైతులకు వీలు కల్పిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న  ఇంధన సామర్థ్య సేవల లిమిటెడ్ (EESL) సహాయంతో ఐఎస్ఐ యేతర పంపుసెట్ల స్థానంలో ఇంధన సామర్థ్యం గల ఐఎస్ఐ పంపుసెట్లను అమర్చడానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

కేంద్రప్రభుత్వ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన (DDUGJY) పథకం క్రింద వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం కోసం ప్రభుత్వం ప్రత్యేకించి వ్యవసాయ ఫీడర్లను చేపడుతుంది.

ఈ సంవత్సరానికి గాను ప్రభుత్వం బడ్జెట్‌లో రైతులకు ఉచిత విద్యుత్తు అందించుటకు రూ.3000 కోట్లను ప్రతిపాదించాం. (అధికారపక్ష సభ్యుల కరతాళ ధ్వనులు)

## ముగింపు

**అధ్యక్షా!**

మా ప్రభుత్వం రైతు సంక్షేమం, సమగ్ర అభివృద్ధికై కట్టుబడి వుంది. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలను లాభసాటిగా మార్చి, సుస్థిరతను సాధించడమే మా ప్రాధాన్యతాంశం. ఎప్పుడైతే రైతులు సుభిక్షంగా వుంటారో, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు వర్ధిల్లుతాయో అప్పుడే మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పోయిన తన కీర్తిని తిరిగి సంపాదిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించుటకు మా ప్రభుత్వం తనకున్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రణాళికా బద్ధంగా కృతనిశ్చయంతో పనిచేస్తుంది. వీటికోసం మా ప్రభుత్వం ప్రాథమిక రంగ మిషన్‌లో భాగంగా వివిధ కార్యక్రమాలను, పథకాలను రూపొందించడానికై ఎంతో చొరవ చూపించింది.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో మా ప్రభుత్వం వ్యవసాయం మరియు అనుబంధరంగాల్లో రెండంకెల వృద్ధిరేటును మరియు రైతాంగం యొక్క సమగ్ర సుసంపన్న స్థితిని ఖచ్చితంగా సాధిస్తాం. ( అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు)

మా ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయుటకు, అలాగే ఫలితాలను వేగంగా సాధించుటకు అవసరమైన అన్ని సత్వర చర్యలను తీసుకుంటున్నది. ప్రాథమిక రంగాన్ని బలోపేతం చేయుటకు, 2015-16 బడ్జెట్‌లో రూ.14,184.03 కోట్లు కేటాయించాం.

రాష్ట్రంలో ప్రాథమికరంగంలోని గరిష్ట ఉత్పత్తిని, ఉత్పాదకతను సాధించడానికి తగిన విలువైన సూచనలను ఇవ్వగలరని ఈ సభలోని సభ్యులందరికి నేను మనవి చేస్తున్నాను.

**లాభసాటి వ్యవసాయం**
**రైతు ఇంట సౌభాగ్యం**
**పాడిపంటల పచ్చదనం**
**మేటి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం**

**ఇదే రైతు బడ్జెట్ సంకల్పం**
**అదే చంద్రన్న స్వప్న సౌధం**

(అధికారపక్ష సభ్యుల కరతాళధ్వనులు)

ఈ సభను బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా నేను కోరుచున్నాను.

MR.SPEAKER: The House stands adjourned to meet again at 9.00 am on Monday.

(The House then adjourned at 1.12 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 16th March, 2015)